# తొలి అక్షరం

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 167 పేజీలు - 8 ఆదివారం 11 మే 2025

## బాపట్లలో లారీ బోల్తా: ముగ్గురు మృతి

**తొలి అక్షరం/అమరావతి:మే 10:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం బాపట్ల జిల్లా పర్చూరు మండలం తిమ్మరాజుపాలెం వద్ద రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. గ్రానైట్ పలకల లోడుతో వెళ్తున్న లారీ బోల్తా పడడంతో ముగ్గురు కూలీలు చనిపోయారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి మృతదేహాలను బాపట్ల ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మృతులు మార్టూరుకు చెందిన పాలపర్తి శ్రీను(25), తాళ్లూరి ప్రభుదాస్(37), నూతలపాడుకు చెందిన తమ్ములూరి సురేంద్ర(26)గా గుర్తించారు. మార్టూరు నంపచి గుంటూరుకు వెళ్తుండగా ఈ రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది.




## అట్టహాసంగా మిస్ వరల్డ్ పోటీలు

- ☛జయజయహే రాష్ట్ర గీతాలాపనతో ప్రారంభం
- ☛250 మంది కళాకారులతో పేరిణి నృత్య ప్రదర్శన
- ☛ప్రారంభ వేడుకలకు దూరంగా ఉన్న సిఎం రేవంత్

**తొలి అక్షరం/హైదరాబాద్,మే10:** నగరంలో 72వ మిస్ వరల్డ్ పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. శనివారం సాయంత్రం గచ్చిబౌలి స్టేడియం వేదికగా పోటీలను ప్రారంభించారు. 110కిపైగా దేశాలకు చెందిన సుందరీమణులు ఈ కిరీటం కోసం పోటీపడుతున్నారు. భారత్ తరఫున మిస్ ఇండియా నందిని గుప్తా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. గచ్చిబౌలి స్టేడియంలో 'జయజయహే తెలంగాణ' రాష్ట్ర



గీతం ఆలాపనతో పోటీలు

వివరాలు 2లో



# ఉగ్రదాడి ఇక యుద్ధ చర్యే...

- ☛అందుకు దీటుగా బదులిచ్చేందుకు సిద్ధం
- ☛పాక్‌ను హెచ్చరించిన భారత ప్రభుత్వం
- ☛పాక్‌పై పూర్తిస్థాయి యుద్ధానికి ఆమోదం
- ☛ప్రధాని సమక్షంలో త్రివిధ దళాల సమావేశంలో నిర్ణయం
- ☛గత రెండు రోజుల పరిణామాలపై సుదీర్ఘంగా చర్చ
- ☛ఉగ్రవాద లాంచ్ ప్యాడ్‌లను ధ్వంసం చేసిన ఆర్మీ
- ☛సంధి ప్రేలానలను నమ్మొద్దంటున్న నిపుణులు

**తొలి అక్షరం/న్యూఢిల్లీ, మే 10:** పాకిస్తాన్‌కు భారత్ సీరియస్ వార్నింగ్ ఇచ్చింది. ఇకపై ఏ ఉగ్రదాడినైనా యుద్ధ చర్యగా పరిగణిస్తామని హెచ్చరించింది. పాకిస్థాన్ రెచ్చిపోతే అంతకు మించి ప్రతిదాడితో విరుచుకుపడాలని నిర్ణయించింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన త్రివిధ దళాధిపతులతో జరిపిన అత్యున్నత స్థాయి సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. పాక్‌పై పూర్తి స్థాయి యుద్ధానికి మోదీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని సమాచారం. ఇకపై ఏ ఉగ్రదాడినైనా యుద్ధ చర్యగా పరిగణించాలని, అంతే తీవ్ర స్థాయిలో బదులివ్వాలని ప్రధాని దిశానిర్దేశం చేశారని తెలిసింది. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోబాల్ ఈ కీలక సమావేశంలో పాల్గొన్నారు. భారత్‌లో 26 లొకేషన్లపై పాక్ డ్రోన్ దాడులకు ప్రతిగా శనివారం తెల్లవారు జామున నాలుగు పాక్ ఎయిర్‌బేస్‌లపై భారత్ దాడులు చేసింది. ఈ పరిణామాల

వివరాలు 2లో

## అబద్ధాల ప్రచారంలో ఆరితేరిన పాక్

- ☛జనావాసాలు,ప్రార్థనా మందిరాలు లక్ష్యంగా దాడులు
- ☛రెండురోజులగా రెచ్చిగొట్టేలా పాక్ చర్యలు
- ☛భారత్ ప్రతిదాడులు మాత్రమే చేస్తోంది
- ☛నియంత్రన రేఖ వెంబడి కాల్పులకు తెగబడుతున్న పాక్
- ☛మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన రక్షణశాఖ



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,మే 10:** పాకిస్తాన్ అబద్ధాలు ప్రచారం చేస్తూనే..జనావాసాలు, ప్రార్థనా మందిరాలు లక్ష్యంగా దాడులు చేస్తోందని, అయితే వీటిన భారత్ దళాలు తిప్పి కొట్టాయని భారత రక్షణశాఖ వెల్లడించింది. విదేశాంగశాఖ కార్యదర్శి విక్రమ్ మిస్త్రీ, కల్నల్ సోఫియా ఖురేషీ, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్‌లు ఆపరేషన్ సింధూర్‌పై ఢిల్లీలో మీడియా ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. శనివారం ఉదయం జరిగిన ఈ మీడియా సమావేశంలో మిస్త్రీ మాట్లాడుతూ.. ' గత రెండు రోజుల నుంచి పాకిస్తాన్ రెచ్చగొట్టే విధంగా ప్రవర్తిస్తోంది. పాకిస్తాన్ రెచ్చగొట్టే చర్యలకు భారత్ కేవలం ప్రతిస్పందిస్తోంది. పాకిస్తాన్ దాడులను అడ్డుకుంటోంది.. తిప్పికొడుతోంది' అని అన్నారు. అనంతరం కల్నల్ సోఫియా ఖురేషి మాట్లాడుతూ.. ' పశ్చిమ భాగం వైపు పాకిస్తాన్ దాడులకు పాల్పడుతోంది.

వివరాలు 2లో




## కాల్పుల విరమణకు ఇరు దేశాలు అంగీకరించాయి

- రాత్రంతా వారితో చర్చలు జరిపి ఒప్పించారు
- సోషల్ మీడియాలో డొనాల్డ్ ట్రంప్ పోస్ట్

**తొలి అక్షరం/వాషింగ్టన్, మే 10:** భారత్– పాకిస్థాన్‌లు కాల్పుల విరమణకు అంగీకరించాయని, ఇందుకు అమెరికా మధ్యవర్తిత్వం వహించిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఈ మేరకు తన ట్రూత్‌సోషల్‌లో శనివారం సాయంత్రం ఓ పోస్ట్ పెట్టారు. అమెరికా మధ్యవర్తిత్వంలో రాత్రంతా సుదీర్ఘంగా చర్చలు జరిగాయి. తక్షణమే కాల్పుల విరమణ చేపట్టేందుకు భారత్, పాక్ అంగీరించాయి. సరైన సమయంలో ఇరు దేశాలు విజ్ఞతతో, తెలివిగా వ్యవహరించాయి. అందుకు ధన్యవాదాలని ట్రంప్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. ఈ విషయాన్ని

వివరాలు 2లో

## దొరల పాలన కోసం.. దోపిడీదారులంతా ఏకమవుతున్రు



**తొలి అక్షరం/అశ్వారావుపేట,మే 10:** దొరల పాలన కోసం ప్రజా ప్రభుత్వాన్ని అభాసుపాలు చేసేందుకు దోపిడీదారులంతా ఏకమవుతున్నారని.. తస్మాత్ జాగ్రత్త అని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వారావుపేట మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. దోపిడీదారుల మాటలు నమ్మకండి వారిని దూరంగా ఉంచి ఇందిరమ్మ పాలనలో సంక్షేమ పథకాలు అమలు చేసుకుందామని అన్నారు. 'కెసిఆర్.. నువ్వు నీ కుటుంబం, నీ పార్టీ రాష్ట్ర సంపదను దోచుకుంటే న్యాయం, రాష్ట్ర సంపదను నాలుగు కోట్ల ప్రజలకు పంచాలని ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాలు చేపట్టడం అన్యాయమా'? అని ప్రశ్నించారు. ఏడాదిన్నరగా ఫామ్‌హౌస్‌లో పడుకొని అడ్డగోలుగా సంపాదించిన డబ్బుతో సభలు పెట్టి బిఆర్ఎస్ నాయకులు నోటికి వచ్చినట్టు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. పదేళ్లపాటు పాలించిన వారు ప్రజల శక్తిని జలగల్లా పీల్చి పీల్చి పిప్పి చేశారని, ఆ పాలన నుంచి విముక్తి కోసమే రాష్ట్ర ప్రజలు ఇందిరమ్మ ప్రభుత్వాన్ని తీసుకువచ్చారని అన్నారు.రూ.7 లక్షల కోట్ల అప్పుచేసి ఒక పెద్ద పరిశ్రమ గానీ, నాగార్జునసాగర్, ఎస్ఆర్ఎస్పి వంటి ఒక భారీ నీటి ప్రాజెక్టును అప్పటి ప్రభుత్వం ఎందుకు నిర్మించలేదని అన్నారు. వద్దు మొర్రో అని అంతా చెప్పినా వినకుండా రూ.లక్ష కోట్లతో కాళేశ్వరం కడితే అది కాస్త కూలిపోయిందని ఎద్దేవా చేశారు. రాష్ట్ర సొమ్ము కాజేసి దివాలా తీయించి, బ్యాంకులకు రాష్ట్రాన్ని కుదరపెట్టి తగుదునమ్మ అంటూ కెసిఆర్ కుటుంబం

వివరాలు 2లో



## రాబోయే మూడు రోజుల్లో తెలంగాణలో మోస్తరు వర్షాలు..!

**తొలి అక్షరం/హైదరాబాద్,మే10:** తెలంగాణలోని పలు జిల్లాల్లో మూడు రోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. ఈ మూడు రోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే రెండు నుంచి మూడు డిగ్రీలు తక్కువగా నమోదయ్యే అవకాశాలు ఉన్నాయని తెలిపింది. ఇవాళ పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. రానున్న రెండు రోజులు కూడా గంటకు 40 నుంచి 50 కి.మీ. వేగంతో ఈదురుగాలుతో కూడిన వర్షాలు కురుస్తాయని తెలిపింది.

## జవాన్ మురళీ నాయక్ చిత్రపటానికి హరీశ్‌రావు నివాళి

**తొలి అక్షరం/సిద్దిపేట మే10:** జమ్మూకశ్మీర్‌లో వీరమరణం పొందిన జవాన్ మురళి నాయక్ చిత్రపటానికి మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు సిద్దిపేట క్యాంపు కార్యాలయంలో ఘనంగా నివాళులర్పించారు. దేశ రక్షణ కోసం ప్రాణాలర్పించిన అమర జవాన్లకు ప్రతి ఒక్కరూ రుణపడి ఉంటారని అన్నారు.జవాన్ మురళీ నాయక్ చేసిన పోరాటం, చూపిన సాహసం వృథా కాదని, భారతదేశం ఖచ్చితంగా గొప్ప విజయం సాధిస్తుందని హరీష్ రావు ఆకాంక్షించారు. దేశ ప్రజలంతా ఐక్యంగా ఉండి, జవాన్ల కుటుంబాలకు అండగా నిలబడాలని హరీశ్‌రావు పిలుపునిచ్చారు.






## అమయాకులను ఊచకోత కోయమని ఇస్లాం చెప్పిందా?

- ఇస్లాం పేరుతో ఉగ్రవాదాన్ని ఎగదోస్తున్న పాక్
- భారత్‌లో మత విద్వేషాలకు పాక్ కుట్ర
- ఉర్దూ జర్నలిస్టుల కార్యక్రమంలో ఓవైసీ హెచ్చరిక

## ఆపరేషన్ కగార్‌కు సిందూర్ ఎఫెక్ట్

- ☛తాత్కాలికంగా నిలిచిపోయిన మావోల ఏరివేత
- ☛కర్రెగుట్టల నుంచి బలగాలు వెనక్కి
- ☛సరిహద్దులో వెళ్లేందుకు ఆదేశాలు



**తొలి అక్షరం/ములుగు,మే10:** ఆపరేషన్ కగార్‌పై ఆపరేషన్ సిందూర్ ఎఫెక్ట్ పడింది. సరిహద్దుల్లో ఉద్రిక్తతల నేపథ్యంలో మావోయిస్టుల ఏరివేతే లక్ష్యంగా కొనసాగుతున్న ఆపరేషన్ కగార్‌కు కేంద్రం తాత్కాలిక బ్రేక్ వేసింది. భారత్ – పాకిస్థాన్ వార్ నేపథ్యంలో కేంద్రం సంచలన నిర్ణయం తీసుకుంది. మావోయిస్టులను ఏరివేసేందుకు కర్రెగుట్టలను జల్లెడ పడుతున్న సీఆర్పీఎఫ్ బలగాలు వెనక్కి రావాల్సిందిగా కేంద్రం ఆదేశించింది. దీంతో కర్రెగుట్టల్లో మావోయిస్టుల వేటకు విరామం

వివరాలు 2లో

## కాల్పుల విరమణకు ఇరు దేశాలు అంగీకరించాయి

(మొదటి పేజీ తరువాయి)

భారత్, పాక్ వేర్వేరు ప్రకటనల్లో ధ్రువీకరించాయి. ట్రంప్ పోస్ట్ చేసిన కాసేపటికే అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియో సైతం ఇదే తరహా ప్రకటన చేశారు. భారత్, పాక్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిందని పేర్కొన్నారు. భారత్, పాక్ ప్రధానులు నరేంద్రమోదీ, షెహబాజ్ షరీఫ్, భారత విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్, పాక్ చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ అసిమ్ మునీర్, ఇరు దేశాల జాతీయ భద్రతా సలహాదారులు అజిత్ డోభాల్, అసిమ్ మాలిక్‌లతో మాట్లాడినట్లు- చెప్పారు. తాను, అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ఇందుకు సంబంధించిన చర్చల్లో పాల్గొన్నామని పేర్కొన్నారు.

## పాకిస్తాన్ కాల్పుల్లో ప్రాణాలు విడిచిన మరో వీర జవాన్



**తొలి అక్షరం/హైదరాబాద్,మే10:** భారత్-పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తలు కొనసాగుతూనే ఉన్నాయి పాక్ దాడులను భారత్ సమర్థవంతంగా తిప్పికొడుతున్నా కొన్ని ప్రాంతాల్లో ప్రాణనష్టం తప్పడంలేదు సాధారణ ప్రజలు కొందరు ప్రాణాలు కోల్పోగా శత్రుదేశంతో పోరాడుతూ కొందరు జవాన్లు వీరమరణం పొందు తున్నారు ఆంధ్రప్రదేశ్‌లోని సత్యసాయి జిల్లాకు చెంది న వీర జవాన్ మురళీ వీరమరణం పొందగా.. ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించడానికి ఏపీ సర్కార్ ఏర్పాట్లు చేస్తోంది మరోవైపు పాక్ కాల్పుల్లో మరో జవాన్ వీరమరణం పొందారు జమ్మూలో పాక్ జరిపిన కాల్పుల్లో జవాన్ సచిన్ యాదవ్‌రావు వనాంజే ప్రాణాలు విడిచారు సచిన్ యా దవ్ రావు వనాంజే వయస్సు 29 ఏళ్లు.. ఆయన స్వస్థలం మహారాష్ట్ర తెలంగాణ బార్డర్‌లోని నాందేడ్ జిల్లా తమ్లూర్‌సచిన్ యాదవ్‌రావు వనాంజే మృతితో తమ్లూర్ లో విషాదచాయలు అలు ముకున్నాయి ఆ కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరు గా విలిపిస్తున్నారు అయి తే, ఇవాళ స్వస్థలానికి సచిన్ యాదవ్‌రావు వనాంజే పార్థివదేహాన్ని తరలించేందుకు ఇండియన్ ఆర్మీ ఏర్పాట్లు చేస్తోంది.

## ఆపరేషన్ కగార్‌కు సిందూర్ ఎఫెక్ట్

(మొదటి పేజీ తరువాయి)

పడింది. దాదాపు ఐదు వేల మందికి పైగా బలగాలను కేంద్రం వెనక్కి రిప్పిస్తోంది. కర్రెగుట్టల నుంచి బలగాలు వెనక్కి వెళు న్నాయి. తెలంగాణ - ఛత్తీస్‌గఢ్ సరిహద్దులోని సీఆర్‌పీఎఫ్ కోబ్రా జవాన్లను తమ హెడ్ క్వార్టర్స్‌లో రిపోర్ట్ చేయాలని ఆదేశాలు జారీ అయ్యాయి. దీంతో కేంద్ర బలగాలు హుటాహుటిన వెనుతిరుగుతున్నాయి. ములుగు జిల్లాలోని వెంకటాపురం, ఆలూబాక, వీరభద్రవరం పెద్దగుట్ట పరిసరాల్లో మోహరించిన బలగాలకు రిలీవ్ ఇచ్చారు. కేంద్రం ఆదేశాల మేరకు ఆదివారం ఉదయంలోగా భారత్- పాక్ బార్డర్‌కు బలగాలు వెళ్లనున్నాయి. కాగా.. వచ్చే ఏడాది మార్చి నాటికి మావోయిస్టులు లేకుండా చేయడమే లక్ష్యంగా చేపట్టిన ఆపరేషన్ కగార్ దూకుడుగా సాగుతోంది. ఆపరేషన్ కగార్‌లో జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో భారీగా మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయారు. వారిలో పలువురు అగ్రనేతలు కూడా ఉన్నారు. గత కొద్దిరోజులుగా ఆపరేషన్ కర్రెగుట్టలు పేరుతో మావోయిస్టులను ఏరివేసేందుకు భద్రతా బలగాలు కర్రెగుట్టలపై సెర్చ్ కొనసాగిస్తున్నాయి. మావోయిస్టు అగ్రనేతలే టార్గెట్‌గా ఆపరేషన్ కర్రెగుట్టల్లో పెద్ద ఎత్తున కూంబింగ్ కొనసాగిస్తున్నారు. 145 ఎకరాల విస్తీర్ణం ఉన్న కర్రెగుట్టల చుట్టూ దాదాపు పదివేల మంది భద్రతా బలగాలు మోహరించి ఉన్నాయి. అలాగే కర్రెగుట్టల్లో బంకర్లను ఏర్పాటు- చేసుకుని మావోయిస్టులు ఉన్నట్లు- గుర్తించిన భద్రతా బలగాలు కర్రెగుట్టలను జల్లడపడుతున్నాయి. గత కొద్దిరోజులుగా జరుగుతున్న కూంబింగ్‌లో పలువురు మావోయిస్టులు తారసపడటంతో ఎన్‌కౌంటర్లు జరిగాయి. చాలా మంది మావోయిస్టులు మరణించారు కూడా. అలాగే మావోయిస్టులు అమర్చిన మందుపాతర పేలి నలుగురు గ్రౌహౌండ్స్ కానిస్టేబుళ్లు ప్రాణాలు కోల్పోయారు. మావోయిస్టుల కోసం మరింతగా కూంబింగ్ నిర్వహిస్తున్న సమయంలో బలగాలను వెంటనే వెనక్కి రావాల్సిందిగా కేంద్రం నుంచి ఆదేశాలు జారీ అయ్యాయి. భారత్-పాక్ యుద్ధం నేపథ్యంలో సీఆర్పీఎఫ్ బలగాను కేంద్రం వెనక్కి రప్పిస్తోంది. దీంతో బార్డర్‌కు వెళ్లేందుకు భద్రతా బలగాలు కర్రెగుట్టలను వీడుతున్నారు.



## ఉగ్రదాడి ఇక యుద్ధ చర్యే...

(మొదటి పేజీ తరువాయి)

నేపథ్యంలో మోదీ ఈ సమావేశం నిర్వహించారు. దేశ భద్రతా విషయంలో మరింత కఠిన వైఖరి ప్రదర్శించాలని సమావేశంలో కీలక నిర్ణయం తీసుకున్నట్టు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. భారత ప్రయోజనాలను దెబ్బతీసేలా భవిష్యత్తులో ఎలాంటి ఉగ్రవాద చర్యలకు పాల్పడినా దానిని యుద్ధ చర్యగా పరిగణించాలని సమావేశంలో కీలక నిర్ణయం తీసుకున్నట్టు ఆ వర్గాలు వెల్లడించాయి. దీంతో ఇకపై ఉగ్రవాద చర్యలను కేవలం అంతర్గతా భద్రతా చర్యలుగానే పరిగణించలేమని, ప్రతిస్పందన అత్యంత భీకరంగా ఉంటుందనే ప్రత్యక్ష హెచ్చరిక సందేశాన్ని భారత్ ఇచ్చినట్లయింది. భారత్-పాక్‌ల మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న వేళ ఈ కీలక పరిణామం చోటు-చేసుకుంది. భారత్‌లోని సరిహద్దు రాష్ట్రాలపై పాకిస్థాన్ డ్రోన్లు, క్షిపణులతో వరుసగా దాడులకు పాల్పడుతోంది. విమానాశ్రయాలు, సామాన్య పౌరులే లక్ష్యంగా దాయాది ఈ చర్యలకు దిగుతోంది. ఈ నేపథ్యంలో తాజా పరిస్థితులపై ప్రధాని మోదీ ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తున్నారు. ఇదిలావుంటే గత రెండు రోజులుగా జమ్మూకశ్మీర్, పంజాబ్‌లోని ప్రాంతాల్లో పాకిస్థాన్ చేసిన డ్రోన్ల దాడులను భారత ఆర్మీ సమర్థంగా ఎదుర్కొంది. ఆ దాడులకు ప్రతిస్పందనగా భారత ఆర్మీ ఉగ్రవాద లాంచ్ ప్యాడ్‌లపై ఎటాక్ చేసి ధ్వంసం చేసింది. దానికి సంబంధించిన వీడియోను ఇండియన్ ఆర్మీ తన సోషల్ మీడియా ఖాతాలో పోస్టు చేసింది.

భారత సరిహద్దుకు దగ్గరగా ఉన్న ఉగ్రవాద లాంచ్‌ప్యాడ్‌ల నుంచి గతంలో భారత పౌరులు, భద్రతా దళాలపై దాడులకు ప్రణాళికలు రూపొందించారు. ఇక్కడి నుంచి దాడులు కూడా చేశారు. భారత సైన్యం సత్వరమే స్పందించి ఉగ్రవాద స్థావరాలపై దాడి చేసింది. ఇప్పుడు లాంచ్‌ప్యాడ్‌ను ధ్వంసం చేయడంతో వారి మౌలిక సదుపాయాలు, సామర్థ్యాలకు భారీ దెబ్బ తగిలిందని పోస్టులో భారత ఆర్మీ తెలిపింది.ఇకపోతే పాకిస్థాన్ కావాలనే భారత్‌ను రెచ్చగొడుతోందని, యుద్ధానికి పురిగొల్పుతోందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఒకవేళ ద్వైపాక్షిక చర్చలు, వెనక్కి తగ్గుతామని ప్రకటించినా ఆ దేశాన్ని అంత సులువుగా నమ్మకూడదని అంటున్నారు. గతానుభవాలే ఇందుకు నిదర్శనమని చెబుతున్నారు. భారత్‌తో పూర్తిస్థాయి యుద్ధానికి కాలు దువ్వితే పాక్ ఆక్రమిత కశ్మీర్, బలోచిస్థాన్ వంటివి కోల్పోవాల్సి వస్తుందని బయం కూడా పాక్‌లో ఉందంటున్నారు. పహల్గాంలో పర్యాటకానికి వచ్చిన వారిని మతం అడిగి మరీ పాకిస్థాన్ ఉగ్రవాదులు దాడికి పాల్పడ్డాక దానికి ప్రతిగా భారత్ 'ఆపరేషన్ సిందూర్' చేపట్టింది. భారత్ కేవలం పాక్ ఉగ్రస్థావరాల మీదే దాడికి పాల్పడింది. మిలటరీ, పౌరుల జోలికి పోలేదు. భారత్ తనంతట తానుగా యుద్ధాన్ని కోరుకోవడం లేదనడానికి ఇదే నిదర్శనం. పాక్ పరిస్థితి వేరు. ఆర్థికంగా అంతంత మాత్రంగానే ఉన్నా.. భారత్‌ను చూసి ఓర్వలేక కావాలనే కయ్యానికి కాలు దువ్వుతోంది. అక్కడి ప్రజలను, దేశ ఆర్థిక పరిస్థితి గురించి పట్టించుకునే పరిస్థితిలో ఆ దేశం లేదు. అక్కడి మిలటరీదే పైచేయి.ఉగ్రవాదుల్ని ముందు పెట్టి మిలటరీ వెనుకుండి నడిపిస్తోందని వీరు అభిప్రాయపడ్డారు. భారత్ తమపై చేస్తున్న సైనిక దాడిని ఇక్కడితో ఆపితే తాము కూడా ఉద్రిక్తతలు తగ్గించడానికి చర్యలు తీసుకుంటామని పాక్ విదేశాంగ శాఖ మంత్రి చేస్తున్న వ్యాఖ్యలను నమ్మరాదనికూడా వీరు హెచ్చరిస్తున్నారు. ఇలా చెబుతూనే మరోవైపు తమ సైన్యాన్ని సరిహద్దులవైపు నడిపిస్తోంది. మన దృష్టి మరల్చేందుకు పాక్ ఇలాంటి కుయుక్తులను పన్నుతుందని, పాక్ ఎప్పుడు ఏ మూల నుంచైనా దాడి చేసే అవకాశం ఉందని గుర్తుంచాలని అన్నారు. పాక్ ఓ వైపు డ్రోన్లను ప్రయోగిస్తోంది. స్కూళ్లు, ప్రార్థనా మందిరాలు, ఆస్పత్రుల మీద దాడులు చేస్తోంది. మనం పాక్ పౌరుల జోలికి పోకపోయినా.. దాయాది దేశం మాత్రం ఉన్మాదంతో ఈ తరహా దాడులకు పాల్పడుతోంది. తమ ఆర్మీ బలమైనదని నిరూపించుకునే ప్రయత్నం చేస్తోందని అన్నారు. ఒకవేళ ప్రస్తుత ఉద్రిక్తత పరిస్థితులను నిజంగా తగ్గించుకోవాలని ఆ దేశం అనుకుంటే పాకిస్థానే వెనక్కి తగ్గాలి కదా అని అన్నారు. ఉగ్రవాదులను రెచ్చగొట్టి భారత్‌పై ఉసిగొల్పుతున్న పాకిస్థానే ఈ విషయంలో వెనక్కి తగ్గక పోవడం వెనక ఆర్మీ ప్రోద్బలం ఉందన్నారు. గతంలో భారత్‌తో పెట్టుకుని తూర్పు పాకిస్థాన్ గా ఉన్న బంగ్లాదేశ్ను కోల్పోయింది. కార్గిల్ విషయంలో ఎదురుదెబ్బ చూసింది. ఆర్థికంగానూ నష్టపోయింది. ఇప్పుడూ అదే ధోరణిని కనబరిస్తే పీఓకేను స్వాధీనం చేసుకోవడానికి భారత్ ఏమాత్రం వెనుకాడరాదని నిపుణులు సూచిస్తున్నారు. మరోవైపు పాక్ బలోచిస్థాన్ రూపంలో తిరుగుబాటు- ఎదుర్కొంటోంది. ఏ క్షణంలోనైనా బలోచిస్థాన్ విముక్తి జరగొచ్చు. పాకిస్థాన్‌కు అఫ్గానిస్థాన్‌తోనూ గొడవలు ఉన్నాయని అంటున్నారు. భారత్‌తో నేరుగా తలపడలేని పాకిస్థాన్ ఓ వైపు ఫేక్‌న్యూస్‌ను ప్రచారం చేస్తోందని హెచ్చరించారు. ఇవన్నీ దృష్టిలో పెట్టుకుని పాక్‌ను దనుమాడాలని కూడా సూచిస్తున్నారు.

## అబద్దాల ప్రచారంలో ఆరితేరిన పాక్

(మొదటి పేజీ తరువాయి)

భారత సైనికులు లక్ష్యంగా డ్రోన్లు, లాంగ్ రేంజ్ ఆయుధాలతో దాడులు చేస్తోంది. నియంత్రణ రేఖ వెంబడి కూడా కాల్పులకు తెగబడుతోంది. మిస్సైల్స్‌తో కూడా దాడులకు ప్రయత్నించింది. వాటిని ఆర్మీ విజయవంతంగా ధ్వంసం చేసింది. భారత ఏయిర్ బేస్‌లపై దాడులకు యత్నించింది. ఉదమ్ పూర్, పఠాన్ కోట్, ఆదమ్ పూర్‌లతో పాటు- మరికొన్ని చోట్ల కాల్పులకు తెగబడింది. పలువురు సైనికులు గాయపడ్డారని అన్నారు. వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ మాట్లాడుతూ.. పాకిస్తాన్ తప్పుడు ప్రచారాలు చేస్తోంది. ఇండియన్ ÷ూ-400 సిస్టమ్‌ను.. సిర్సా, సూరత్ ఘర్‌లోని ఏయిర్ ఫీల్డ్స్‌ను ధ్వంసం చేసినట్లు- ప్రచారం చేస్తోంది. పాకిస్తాన్ చేస్తున్నవన్నీ తప్పుడు ప్రచారాలు. అందులో ఎలాంటి సందేహం లేదు' అని అన్నారు. పాక్ సైన్యం సరిహద్దుల దిశగా కదులుతోందని ఆర్మీ ప్రతినిధి సోఫియా ఖురేషీ పేర్కొన్నారు. పశ్చిమ సరిహద్దుల్లో పాక్ నిరంతరం దాడులు చేస్తోంది. డ్రోన్లు, దీర్ఘశ్రేణి ఆయుధాలు, లాయిటరింగ్ మ్యూనిషన్, ఫైటర్ జెట్లను వాటి.. భారత మిలిటరీ స్థావరాలపై దాడులు చేస్తోంది. చాలా ముప్పులను భారత్ తిప్పికొట్టింది. కానీ, 26 చోట్ల పాక్ ఆయుధాలు గగనతలంలోకి చొచ్చుకొచ్చాయి. అవి ఉధంపుర్, భుజ్, పఠాన్‌కోట్, భటిండా వాయుసేన స్థావరాల్లోని పరికరాలను దెబ్బతీసి, సిబ్బందిని గాయపర్చాయి. తెల్లవారుజామున 1.40 సమయంలో పాక్ హైస్పీడ్ మిసైల్స్‌తో పంజాబ్‌లోని వాయుసేన స్థావరాలపై దాడులు చేసింది. శ్రీనగర్, అవంతిపుర, ఉధంపుర్‌లో వైద్య కేంద్రాలపై దాడి చేసింది. ఇది రెచ్చగొట్టే చర్య అని కచ్చితంగా తెలుస్తోంది. దీనికి తగినట్లు ప్రతిస్పందిస్తూ.. భారత దళాలు పాక్‌లోని మిలిటరీ స్థావరాలు, రాడార్లు, కమాండ్ కంట్రోల్ సెంటర్లు, రాడార్లపై దాడులు చేసింది. వీటిల్లో రఫీకీ, మురిద్, చక్లాల, రహిమ్ యార్ ఖాన్, సుక్కుర్, చునియాన్ స్థావరాలు ఉన్నాయి. ఫైటర్ జెట్లతో అత్యంత కచ్చితంగా లక్ష్యాలు ఛేదించే ఆయుధాలు వాడి ఈ దాడులు నిర్వహించాము. పస్రూర్‌లో రాడార్ కేంద్రం, సియాల్ కోట్‌లోని ఏవియేషన్ బేస్‌ను ధ్వసం చేశాము. ఈ దాడుల సందర్భంగా పౌరులు ప్రాణాలు పోకుండా చాలా జాగ్రత్తలు తీసుకొన్నాం.పాక్ సైన్యం సరిహద్దుల దిశగా కదులుతోంది. ఇది పరిస్థితిని మరింత దిగజార్చే ప్రమాదకర చర్యని పేర్కొన్నారు. ఇదే అంశాన్ని వ్యోమికా సింగ్ అంతర్జాతీయ మీడియా కోసం ఆంగ్లభాషలో వెల్లడించారు. భారత స్థావరాలు సురక్షితంగా ఉన్నాయని టైమ్ స్టాంప్‌లు ఉన్న వీడియోలు, ఫొటోలను ప్రదర్శించారు.విదేశాంగశాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ మాట్లాడుతూ శిర్సా, సూరత్‌ఘర్ వైమానిక స్థావరాలను ధ్వంసం చేశామని పాక్ చెప్పడం పూర్తిగా తప్పు. దీంతోపాటు- ఆదంపుర్‌లోని ఎస్-400 , బ్రహ్మోస్ మిసైల్ డిపో, పలుచోట్ల ఎయిర్‌ఫీల్డ్‌లను ధ్వంసం చేసినట్లు- తప్పుడు ప్రచారాలు చేస్తోందన్నారు. ప్రజలు ఇలాంటి వాటిని నమ్మొద్దని చెప్పారు.

## అట్టహాసంగా మిస్ వరల్డ్ పోటీలు

(మొదటి పేజీ తరువాయి)

మొదలయ్యాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా నిర్వహించిన కార్యక్రమాలు అలరించాయి. 250 మంది కళాకారులతో పేరిణి నృత్య ప్రదర్శన నిర్వహించారు. పరిచయ కార్యక్రమంలో భాగంగా పోటీదారులు విభిన్న వస్త్రధారణతో ఆకట్టుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, డీజీపీ జితేందర్, తెలంగాణ రాష్ట్ర పర్యాటక శాఖ ఛైర్మన్ పటేల్ రమేశ్‌రెడ్డి, నగర మేయర్ విజయలక్ష్మి, మిస్ వరల్డ్ సీఈవో జూలియా మోర్లే, మిస్ వరల్డ్-2024 విజేత క్రిస్టినా పిస్కోవా తదితరులు ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు. భారత్, పాకిస్థాన్ యుద్ధం నేపథ్యంలో హైదరాబాద్‌లో జరిగే మిస్ వరల్డ్ 2025 పోటీలపై పడింది. ఈ క్రమంలో 72వ మిస్ వరల్డ్ పోటీల ప్రారంభోత్సవానికి సిఎం రేవంత్ రెడ్డి దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నారు. యుద్ధం నేపథ్యంలోనే దూరంగా ఉంటున్నట్లు ఆయన కార్యాలయ వర్గాలు వెల్లడించాయి. అలాగే రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఇవ్వాల్సిన డిన్నర్‌ను కూడా రద్దు చేసినట్టుగా తెలిసింది. ఇండో,- పాక్ సరిహద్దుల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో మిస్ వరల్డ్ పోటీలను రద్దు చేయాలని, లేదా వాయిదా వేయాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. ఈనెల 31వ తేదీ వరకు నగరంలోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో అత్యంత వైభవంగా ఈ పోటీలను నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పటిష్ఠ బందోబస్తు ఏర్పాట్లు- చేస్తోంది. జూన్ 1వ తేదీన హైటె-క్స్‌లో గ్రాండ్ ఫినాలే జరుగనుండగా 120 దేశాలకు చెందిన సుందరీమణులు ఈ పోటీ-ల్లో పాల్గొంటున్నారు.

## దొరల పాలన కోసం.. దోపిడీదారులంతా ఏకమవుతున్రు

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడుతోందని విమర్శించారు. ఈ రాష్ట్రానికి మేలు చేయాలన్న తలంపుతో రేవంత్ రెడ్డి నాయకత్వంలోని యావత్ కేబినెట్ నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశాం, రూ.22,500 కోట్లు ఖర్చు చేసి 4.50 లక్షల మందికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించబోతున్నాం.. కెసిఆర్‌కు ఇది కనబడడం లేదా ? అని ప్రశ్నించారు. ఇంటికో ఉద్యోగం అని పదేళ్ల కాలంలో ఒక్కసారి కూడా గ్రూప్ వన్ పరీక్ష నిర్వహించలేకపోయారు కానీ తాము అధికారంలోకి రాగానే సర్వీస్ కమిషన్‌ను ప్రక్షాళన చేసి గ్రూప్ వన్ పరీక్షను విజయవంతంగా నిర్వహించామని అన్నారు.ఏడాదిన్నర కాలంలో 57, ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసామని, మరో 30 వేల ఉద్యోగాలు భర్తీ చేయబోతున్నామని అన్నారు. పదేళ్ల పాటు పాలించిన కెసిఆర్ నిరుద్యోగ యువత గురించి ఎందుకు ఆలోచించలేదని ప్రశ్నించారు. కెసిఆర్ ప్రవేశపెట్టిన కళ్యాణలక్ష్మి వంటి ఏ పథకాన్ని కూడా తాము ఆపలేదని స్పష్టం చేశారు. రైతు భరోసా పథకానికి మరో రెండు వేలు అదనంగా జోడించి అందజేస్తున్నామని అన్నారు. లక్ష రుణమాఫీనీ కెసిఆర్ ప్రభుత్వం పదేళ్లపాటు చేయలేకపోయింది అదే ప్రజా ప్రభుత్వం రెండు లక్షల రుణమాఫీని మొదటి ఏడాదిలోనే చేసిందని అన్నారు ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతు రుణమాఫీ కోసం రూ.21,500 కోట్లు ఖర్చు చేశామని అన్నారు. రూ.13 వేల కోట్లు ఖర్చు చేసి 90 లక్షల కుటుంబాలకు ఒక్కొక్కరికి ప్రతినెల 6 కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని, కెసిఆర్‌కి ఇది కనబడడం లేదా అన్నారు. అటవీ హక్కుల చట్టం కింద కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పట్టాలు పొందిన గిరిజన రైతులు సాగు చేసుకునేందుకు వెళితే..మహిళలని చూడకుండా గత ప్రభుత్వం చెట్టుకు కట్టేసి కొట్టిందని అన్నారు. గిరిజన రైతులకు భరోసా కల్పించేందుకు ఇందిరా సౌర గిరి జల వికాసం పథకాన్ని ఈనెల 18న నాగర్‌కర్నూలు జిల్లా, అచ్చంపేటలోని చెంచు కాలనీలో సిఎం చేతుల మీదగా ప్రారంభించబోతు న్నామని వివరించారు. ఈ పథకం కింద రూ.12,500 కోట్లు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. ఈ పథకం కింద ప్రతి గిరిజన రైతుకు సోలార్ విద్యుత్ పంపుసెట్టు, స్ప్రింక్లర్లు, అవకాడో, పామ్ ఆయిల్ వంటి మొక్కలు ఉచితంగా అందజేస్తామని అన్నారు. సమావేశంలో పాల్గొన్న మంత్రి పొంగులేటి మా ట్లాడుతూ.. అశ్వారావుపేట నియోజకవర్గం కొన్ని దశాబ్దాల కాలంగా వెనుకబడి ఉందని, అలాంటి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలన్నదే కాంగ్రెస్ ధ్యేయమని అన్నారు. అందులో భాగంగానే ఉప ముఖ్యమంత్రి చొరవతో కరెంట్ వెలుగులు నింపేందుకు ఈ రోజు విద్యుత్ సబ్ స్టేషన్‌ల ఏర్పాటుకు శంకుస్థాపన చేసుకుంటున్నామని అన్నారు.ఈ సందర్భంగా మంత్రి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఎంపి రామసహాయం రఘురాం రెడ్డి, ఎంఎల్‌ఎలు జారే ఆదినారాయణ, తెల్లం వెంకట్రావు, రాందాస్ నాయక్, జిల్లా కలెక్టర్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

## అమయాకులను ఊచకోత కోయమని ఇస్లాం చెప్పిందా?

- ఇస్లాం పేరుతో ఉగ్రవాదాన్ని ఎగదోస్తున్న పాక్
- భారత్‌లో మత విద్వేషాలకు పాక్ కుట్ర
- పహల్గామ్ దాడికి భారత్ ధీటైన జవాబిస్తోంది
- ఉర్దూ జర్నలిస్టుల కార్యక్రమంలో ఓవైసీ హెచ్చరిక



**తొలి అక్షరం/న్యూఢిల్లీ, మే 10:** పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి తర్వాత భారతదేశ వ్యాప్తంగా పాకిస్థాన్‌పై ఆగ్రహ జ్వాలలు వెల్లువెత్తుతున్నాయి. ఈ క్రమంలోనే భారత్.. ఆపరేషన్ సింధూర్‌ని చేపట్టి పాక్‌లో ఉన్న ఉగ్రవాద స్థావరాలపై దాడి చేసింది. దీంతో ఇరు దేశాల మధ్య యుద్ధ వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో పాకిస్థాన్‌పై ఎంఐఎం ఎంపి అసదుద్దీన్ ఓవైసీ తీవ్రస్థాయిలో విమర్శలు చేశఆరు. ఇస్లాం పేరుతో పాక్ ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తోందని ఆయన మండిపడ్డారు.భారత్‌ను మతప్రాతిపదికన విభజించాలని పాక్ ప్రయత్నిస్తోందని అన్నారు. భారత్‌లో 23 కోట్ల మందికిపైగా ముస్లింలు ఉంటున్నారని.. హిందూ, ముస్లింల మధ్య ఘర్షణను పాక్ కోరుకుంటుందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ద్విజాతి సిద్ధాంతాన్ని మా పూర్వీకులు తిరస్కరించారని ఓవైసీ అన్నారు. ద్విజాతి సిద్ధాంతంపై ఏర్పడిన పాకిస్థాన్.. ఆఫ్ఘానిస్థాన్‌పై ఎందుకు దాడి చేస్తోందని, ఇరాన్ సరిహద్దుల్లో ఎందుకు బాంబులు వేస్తోందని, ఆఫ్ఘన్లు, ఇరానియన్లు ముస్లింలు కాదా? ఆయన ప్రశ్నించారు.

## శంషాబాద్ పరిధిలో డ్రోన్ల నిషేధం

- సైబరాబాద్ సీపీ అవినాశ్ మహంతి



**తొలి అక్షరం/హైదరాబాద్,మే10:** నగరంలోని శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం పరిధిలో డ్రోన్ల వినియోగంపై నిషేధం విధించారు. విమానాశ్రయానికి 10 కి.మీ. పరిధిలో డ్రోన్లపై నిషేధం విధించినట్లు- సైబరాబాద్ సీపీ అవినాశ్ మహంతి వెల్లడించారు. ప్రయాణికుల భద్రత దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు- సీపీ తెలిపారు. డ్రోన్లపై నిషేధం జూన్ 9 వరకు అమల్లో ఉంటుందని చెప్పారు. హైదరాబాద్, సికింద్రాబాద్ ప్రాంతాల్లో బాణసంచా కాల్చడంపై నిషేధం విధించినట్లు- హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ తెలిపారు. ప్రజల భద్రత దృష్ట్యా బహిరంగ ప్రదేశాలు, కంటోన్మెంట్ ప్రాంతాల్లో బాణసంచా కాల్చడంపై నిషేధం విధించినట్లు చెప్పారు. ఆకస్మిక శబ్దాలతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేయొద్దని విజ్ఞప్తి చేశారు. బాణసంచా పేలుళ్లను ఉగ్ర కార్యకలాపాలుగా తప్పుగా అర్థం చేసుకునే అవకాశం ఉందన్నారు. భారత్-పాక్ సరిహద్దుల్లో ఉద్రిక్తతల నేపథ్యంలో పౌరులు సహకరించాలని, పోలీసుల ఆదేశాలను ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీపీ హెచ్చరించారు.

# దేశ సైనిక కుటుంబాలకు అండగా మాజీ సైనికులు




**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 10:** హర్ సైనిక్ ఘర్ తిరంగా దేశ సరిహద్దులో సైనికులు దేశ ప్రజలకు అండగా ప్రాణాలు పణంగా పెట్టి కుటుంబాలకు దూరంగా ఉన్న ఆ సైనికుల కోసం మనం ర్యాలీ చేయడం మన దేశ భక్తి అవుతుంది కావచ్చు,కాని ఆ సైనికుల కుటుంబాలను దర్శించి అట్టి కుటుంబాలకు భరోసా కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ సరిహద్దుల్లో ఉగ్రవాద సైన్యానికి చెమటలు పట్టిస్తున్న మన సైనికులకు పాదాభివందనాలు తెలియజేస్తూ వారంతా దేశ సరిహద్దుల్లో ఉంటే వారి కుటుంబ సభ్యులు బిక్కుబిక్కుమంటూ నివాసులలో ఉండగా వారందరినీ మాజీ సైనికులు మేము ఉన్నాం అనే భరోసా ఇచ్చి ఓ సైనికులారానీ బజారు/వాడ/గ్రామం/జిల్లా/రాష్ట్రం/దేశం నీ కుటుంబం కోసం ఉందనే ధైర్యం సైనికులకు ఇవ్వడం కోసం ప్రతీ సైనికుల ఇంటికి ఒక జాతీయ జండా కట్టడం భారత్ మాతాకి జై అని నినదించు ఒక సంస్కరమంతుడి లక్షణం,ఒక సాంప్రదాయమని బోడ మాల్సూర్ (సెర్విక్స్ పర్సన్) మా ఇంటికెళ్ళి నా యొక్క ఫ్యామిలీ,పిల్లల తో పాటు మహబూబాబాద్ జిల్లా సర్వీస్ సోల్జర్స్, షేక్ షబ్బీర్,నరేందర్ కుటుంబాలకు,ధైర్యం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపిన సైనికులు.

## సంస్థాగతంగా పార్టీని బలోపేతం చేయడానికి
# ప్రతి కార్యకర్త కృషి చేయాలి

**సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయ సారధి....**




**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 10:** సంస్థాగతంగా పార్టీని బలోపేతం చేయడానికి క్షేత్రస్థాయిలో కార్యకర్తలు ప్రజా ఉద్యమాలు నిర్మించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయ సారధి పిలుపునిచ్చారు. బలపాల గ్రామ శాఖ సమావేశం రామగోని రవి అధ్యక్షతన శుక్రవారం రాత్రి జరగగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న బి విజయసారథి గత 11 సంవత్సరాలుగా కేంద్రంలో పరిపాలన చేస్తున్న బిజెపి పార్టీ నిత్యవసర వస్తువులు ధరలు తగ్గించడంలో, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో పూర్తిగా వైఫల్యం చెంది, రాజ్యాంగ మూల సూత్రాలకు విఘాతం కలిగిస్తూ ప్రజలలో భావోద్రేకాలను రెచ్చగొడుతూ మత విద్వేషాలను రెచ్చగొట్టే ప్రయత్నాలను ప్రతిశీల శక్తుల ఐక్యమై ఎదురుకోవాలని పిలుపునిచ్చారు.బలపాల గ్రామ శాఖ కార్యదర్శిగా రామగోని రవి ,సహాయ కార్యదర్శిగా బత్తుల వెంకటేశ్వర్లను ఏడుగురితో కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు నెల్లూరు నాగేశ్వరరావు ,మండల కార్యదర్శి కరణం రాజన్న, కన్నోజు వెంకట నారాయణ, రేపాకుల ఉపేందర్, కన్నోజు అశోక్ , దేవయ్య పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బతో మృతి చెందిన మాణిక్యం కుటుంబానికి చేయూత అందించిన చిన్న నాటి స్నేహితులు

- **ఆర్థిక సాయం 10.000 రూపాయలు అందచేత**



**తొలి అక్షరం/నర్సింహులపేట, మే. 10:** మండల కేంద్రంలో జాతీయ ఉపాధి హామీ పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న నరసింహుల పేట గ్రామానికి చెందిన తూడి మాణిక్యం శుక్రవారం ఉదయం పనుల పరిశీలనకై మరియు ఉపాధి కూలీల హాజరు ఆన్లైన్ లో నమోదు చేయుటకై వెళ్ళి ఎండ దెబ్బ తగిలి పని ప్రదేశంలోనే కూలగిల పడిపోగా వెంటనే ఇంటికి తరలించి ప్రథమ చికిత్స చేయించి మెరుగైన చికిత్స నిమిత్తం మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శనివారం తెల్లవారు జామున ఫీల్డ్ అసిస్టెంట్ మాణిక్యం మరణించిన విషయం తెలుసుకున్న మాణిక్యం చిన్న నాటి మిత్రులు 1987-88 టెన్త్ బ్యాచ్ చెందినవారు సుదూర ప్రాంతాల నుండి మృతుని ఇంటికి చేరుకొని తమ ప్రగాఢ సానుభూతి తెలిపి మిత్రుడి దహన సంస్కారాల నిమిత్తం రూ. 10,000/- లు తక్షణ సహాయం అందించినారు. వారు ఎల్లప్పుడూ కుటుంబానికి అండగా ఉంటామని కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మాణిక్యం చిన్ననాటి మిత్రులు గౌని ఉపేందర్, జినుకల వెంకట్రాంనర్సయ్య, అలవాల శ్రీనివాస్, ఈరగాని ముత్తయ్య, వెన్నం రవీందర్ రెడ్డి, కొండ వెంకన్న, కొండ్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కృష్ణయ్య, సమ్మెట రమణ, ఆకుతోట వెంకన్న, మంద వెంకట్ రెడ్డి, అల్లిపురపు శ్రీనివాస్ రెడ్డి ఆకుతోట నారాయణ, మహబూబ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రుల చేతుల మీదుగా ఉత్తమ డాక్టర్ అవార్డు అందుకున్న డాక్టర్ కే ఎల్ ఎన్ ప్రసాద్




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే10:** హైదరాబాద్ లో రాజ్ న్యూస్ వారి విస్సా హెల్త్ ఛానల్ ప్రారంభోత్సవ కార్యక్రమం భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణానికి చెందిన డాక్టర్ కే ఎల్ ఎన్ ప్రసాద్ (ఎంబిబిఎస్ ఎంఎస్ జనరల్ లాప్రోస్కోపిక్ సర్జన్) రాష్ట్ర పంచాయతీ శాఖ మంత్రి సీతక్క, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా ఉత్తమ డాక్టర్ అవార్డు అందుకున్నారు.ఈ సందర్భంగా డాక్టర్ ప్రసాద్ మాట్లాడుతూ జిల్లా, పట్టణ మరియు పరిసర ప్రాంతాల చెందిన ప్రజలకు మంచి వైద్యం అందిస్తూ,అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తూ, ఉచితంగా మందులు పంపిణీ చేసి, సామాజిక అనేక కార్యక్రమాలను చేసిన సందర్భంలో నన్ను గుర్తించి ఉత్తమ డాక్టర్ అవార్డు ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు.

## మహబూబాబాద్ సబ్ డివిజన్‌లో
# రౌడీ షీట్ల తొలగింపు మేళా

- **28 మంది రౌడీ షీటర్లపై రౌడీషీట్ ఎత్తివేత**
- **మార్పు కోసమే ఈ ప్రయత్నం...డీఎస్పీ తిరుపతి రావు**





**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 10:** మహబూబాబాద్ డివిజన్ పరిధిలో సత్ప్రవర్తన కలిగిన ప్రశాంతవంతమైన జీవితం గడుపుతున్న 28 మంది రౌడీ షీటర్లపై రౌడీషీట్ ను మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆదేశాలమేరకు తొలగించినట్లుగా డిఎస్పీ తిరుపతి రావు ప్రకటించారు. మహబూబాబాద్ డివిజన్ పరిధిలో సత్ప్రవర్తన కలిగిన వున్నవారిపై రౌడీ షీట్ల తొలగించపు మేళా మహబూబాబాద్ పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో నిర్వహించారు.ఇందులో ప్రశాంవంతమైన జీవితంతో పాటు ఎలాంటి చట్టవ్యతిరేక కార్యకలపాలలో పాల్గొకుండా సాధారణ జీవితాన్ని గడుపుతున్న రౌడీ షీటర్లను గుర్తించి వారిపై రౌడీ షీట్ తొలగించేందుకుగాను జిల్లా పరిధిలో రౌడీషీట్ల తోలగింపు మేళాను ఏర్పాటు చేశారు.అధికారులు నెల రోజుల పాటు కసరత్తు చేసి రౌడీ షీట్ల తొలగించడం జరిగింది.దీని కోసం పరిధిలోని రౌడీషీటర్ల ప్రస్తుత జీవనవిధానంపై సంబంధిత స్టేషన్ అధికారులు క్షేత్ర స్థాయిలో సమీక్షా జరిపి రౌడీషీట్ తొలగింపు జాబితాను రూపొందించారు.ఈ జాబితాను అనుసరించి సత్ప్రవర్తన కలిగిన వారిపై జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ రౌడీ షీట్ తొలగింపు మేళా నిర్వహించారు.ఈ మేళాను ఉద్దేశించి మహబూబాబాద్ డిఎస్పీ తిరుపతి రావు మాట్లాడుతూ శాంతిభద్రతలకు విఘాతం కలిగించకుండా సాధారణ జీవితం గడుపుతున్న వారిపై రౌడీ షీట్లను ఎత్తివేస్తున్నట్టు తెలిపారు.సత్ప్రవర్తన కలిగిన వారిపై రౌడీ షీట్లను ఎత్తివేశామని ఎస్పీ తెలిపినట్లుగా డిఎస్పీ వివరించారు.ఎవరైనా నేరాలకు పాల్పడుతూ, ప్రజా జీవనానికి ఇబ్బంది కలిస్తూ,శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే రౌడీ షీట్లు తెరుస్తామనీ, అలాంటి వారిపై పోలీసుల నిఘా కొనసాగుతుందని పేర్కొన్నారు.ఇక గత కొద్దికాలంగా రౌడీషీటర్లుగా గుర్తింపబడిన వ్యక్తులు సత్ప్రవర్తనతో జీవితాన్ని కొనసాగిస్తూ ఎలాంటి నేరాలకు పాల్పడకపోవడాన్ని గుర్తించడం జరిగిందని అందుకే ఇలాంటి 28మంది పై రౌడీషీట్ తొలగింపు చేశామని చెప్పారు. రౌడీషీట్ తొలగించబడిన వ్యక్తులు భవిష్యత్తులో ఎలాంటి నేరాలకు పాల్పడకుండా ప్రశాంతవంతమైన జీవితాన్ని గడపాలని సూచించారు.అలాగే ఏదైనా,ఎక్కడైనా నేరం జరిగితే పోలీసులకు సమాచారాన్ని అందించే భాధ్యాతయుతమైన పౌరులుగా వుంటూ పోలీసులకు అందించి సహకరిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.ఆధే విధంగా వీరిని చూసి మిగితా వారిలో కూడా మార్పు రావాలని రౌడీషీట్లను తొలగించాం అని అన్నారు.ముఖ్యంగా హింసతో ఏది సాధించలేమని, ప్రతికార చర్యలతో కాకుండా పరస్పరం చర్చించుకోని సమస్యను పరిష్కరించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో టౌన్ సీఐ దేవేందర్, డోర్నకల్ సీఐ రాజేష్, బయ్యారం సీఐ రవి, ఎస్.ఐ తిరుపతి, రూరల్ ఎస్.ఐ దీపిక, పిఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టులతో కేంద్ర ప్రభుత్వం శాంతి చర్చలు జరపాలి

- **గార్ల మండల కేంద్రంలో రాజకీయ పార్టీల ప్రజాసంఘాల శాంతి ర్యాలీ**
- **మధ్యభారతంలో ఆదివాసులపై కేంద్ర ప్రభుత్వం తలపెట్టిన మారణకాండను ఆపాలని, మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని వివిధ పార్టీల, ప్రజా సంఘాల నేతలు డిమాండ్ చేశారు**

**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 10:** శనివారం గార్ల మండల కేంద్రంలో వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ శాంతి ర్యాలీ నెహ్రూ సెంటర్లో ప్రారంభించి డోర్నకల్ రోడ్డు, మెయిన్ రోడ్, జై మందిర్, పోస్ట్ ఆఫీస్ రోడ్ ప్రధాన రహదారుల గుండా ఈ ర్యాలీని నిర్వహించడం జరిగింది. అనంతరం తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద ఈ ర్యాలీని ఉద్దేశించి అఖిలపక్ష నేతలు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగారును ఆపాలని, ఆదివాసులపై జరుగుతున్న హత్యాకాండను నిలిపివేయాలని మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని వారు డిమాండ్ చేశారు. దేశంలో నెలకొని ఉన్న సామాజిక ఆర్థిక సమస్యలను పరిష్కరించాలని దండకారణ్యంలో అపారమైన ఖనిజ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడానికే ఆపరేషన్ కగార్ ను కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కర్రేగుట్టల నుండి సైనిక బలగాలను వెంటనే ఉపసంహరించాలని, మధ్య భారతంలో దండకారణ్యంలో శాంతిని నెలకొల్పాలని, ఆదివాసులను, అడవులను కాపాడాలని ఈ సందర్భంగా వారు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్, తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు విశ్వ జంపాల, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మాజీ సర్పంచ్ గంగావత్ లక్ష్మణ్ నాయక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుండా వెంకటరెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు గుగులోత్ సక్రు, బహుజన సాహిత్య వేదిక జిల్లా అధ్యక్షులు వజ్రం నాగేశ్వరరావు, సిపిఎం మండల కార్యదర్శి అలువాల సత్యవతి, బిఆర్ఎస్ మండల కార్యదర్శి పానుగంటి రాధాకృష్ణ, సిపిఎం సీనియర్ నాయకులు కందునూరి ఈశ్వర్ లింగం, తెలంగాణ గిరిజన సంఘం జిల్లా నాయకులు హరినాయక్ వివిధ పార్టీల ప్రజాసంఘాల నాయకులు మాలోత్ మాన్య నాయక్, కత్తి బాలరాజు, వల్లపుదాసు వెంకటేశ్వర్లు, ఎస్.కె యాకుబ్ పాషా, మాగం లోకేష్, అంకెపాక కిరణ్, కే.రిత్విక్ పాల్గొన్నారు.




## ఘనంగా బీరప్ప స్వామి గంగ స్నానం జల్దీ కార్యక్రమాలు



**తొలి అక్షరం/రామన్నపేట మే 10:** రామన్నపేటలో నూతనంగా ఏర్పాటు చేసుకున్న బీరప్ప స్వామి కళ్యాణ మహోత్సవం లో భాగంగా శనివారం రోజున గంగా స్నానము జల్దీ కార్యక్రమాలు నిర్వహించడం జరిగినది. పెద్ద కురుమ మోటే. లక్ష్మణ్‌సెలవోజి ఈతప్పుల రాజు గుడి చైర్మన్ మోటే మల్లేష్‌గౌరిగే బీరప్ప గోరిగే .నరసింహ చిందం లింగయ్య మిర్యాల మల్లేష్ మోటే. రమేష్ గౌరిగే శంకరయ్య మోటే అంజయ్య బండ లింగస్వామి బేడిద లింగస్వామి మోటే క్రాంతి గౌరిగే.కృష్ణ కుల పెద్దలు యువకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన పిసిసి సభ్యులు రంజిత్ రెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ మే 10:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని సూరిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు పిట్టల శారద -ప్రభు దంపతుల కుమారుడు నరేష్-శిరీష వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన పీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్,మండల కాంగ్రెస్ నాయకులు కుసుమ చెన్నకేశవులు, ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడు మాదాటి శ్రీనివాస్,సూరిపల్లి ఎంపీటీసీ మాదాటి శారద, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి సూరిపల్లి కాంగ్రెస్ నాయకులు కోటగిరి సాంబయ్య, పూజారి గోపాల్,బత్తిని అశోక్,పిట్టల కొమ్మాలు, బోల్ల రమేష్ పోశాల సుధాకర్ చెరువు ముందు తండా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కున్సోత్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## ముస్లిం మైనారిటీలు 5 నుండి 8వ తరగతికి, దరఖాస్తు చేసి, వెంటనే సీటు పొందగలరు



**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 10:** మహబూబాబాద్ పట్టణంలోని తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ బాలుర పాఠశాల యందు 2025 ౨ 26 విద్యా సంవత్సరానికి ముస్లిం మైనారిటీస్ విద్యార్థులు 5 నుండి 8వ తరగతి వరకు అడ్మిషన్స్ కోసము పాఠశాలలో స్వయంగా దరఖాస్తు చేసుకున్న వెంటనే సీటు కేటాయించబడునని ప్రిన్సిపల్ డాక్టర్. జి. శ్రీనివాసరావు తెలిపినారు. పరిమిత సంఖ్యలో ఉన్న సీట్ల కోసం,దరఖాస్తుతో పాటు, అడ్మిషన్ కొరకు విద్యార్ది యొక్క టి. సి లేదా రికార్డు షీట్ , ఆదాయము సర్టిఫికెట్ , కులము సర్టిఫికెట్ ,జనన ధృవీకరణ పత్రము ,బోనాఫైడ్ సర్టిఫికెట్ ,విద్యార్ది ఆధార్ ,తల్లి తండ్రులు ఆధార్ , విద్యార్ది లేటెస్ట్ పాస్ ఫోటో (05)లలో ప్రస్తుతము వారి వద్ద ఉన్న ఒరిజినల్ చూపి , రెండు జిరాక్స్ సెట్ లు ఇచ్చి సీట్ పొందవచ్చును. ముందుగా వచ్చిన వారికి ముందుగా సీటు కేటాయించ బడునని ప్రిన్సిపల్ డాక్టర్ .జి. శ్రీనివాసరావు తెలిపినారు.

## ఆలేరు నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన కొండలరావు

**- మర్యాద పూర్వకంగా కలిసిన కాంగ్రెసు పార్టీ నాయకులు**




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే10:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని పోలీసు స్టేషన్ హౌస్ ఆఫీసరుగా నూతనగా బాధ్యతలు స్వీకరించిన సర్కిల్ ఇన్స్పెక్టర్ కొండలరావుని మర్యాద పూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు ఎగ్గిడి శ్రీశైలం, రాష్ట్ర పిసిసి ఓబీసీ మెంబర్, నాయకులు మరియు ఆలేరు కురుమ సంఘం అధ్యక్షులు శాలువతో సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా బీసీ సంఘం ఉపాధ్యక్షులు పేరపురాములు మరియు నగేష్ తదితరులు పాల్గొనడం జరిగినది.

# ఘనంగా నీల రవీందర్ జన్మదిన వేడుకలు

## - జన్మదినం సందర్భంగా ప్రజలకి మజ్జిగ పంపిణీ కార్యక్రమం



**తొలి అక్షరం/షాద్ నగర్, మే 10:** రంగారెడ్డి జిల్లా, షాద్ నగర్ పట్టణలోని స్థానిక పోచమ్మ గుడి చలివేంద్రం వద్ద శ్రీనివాస్ చారి ఆధ్వర్యంలో రవీందర్ పుట్టిన సందర్భంగా మజ్జిగ పంపిణీ, కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు గందె సురేష్ మాట్లాడుతూ సామాజిక సేవలో ముందుండే నీల రవీందర్ ఇటువంటి సామాజిక కార్యక్రమాలు జన్మదిన సందర్భంగా చేయడం ఎంతో అభినందించకదగ్గ విషయమని కొనియాడారు,ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గందె సురేష్,నీల రవీందర్, ఎల్కుర్తి శీను,గజవాడ యశ్వంత్,తాటి శెట్టి శ్రీకాంత్, గుడిపాటి విజయ్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు జన్మదిన వేడుకలు





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే10:** బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు జన్మదినం సందర్భంగా రాష్ట్ర పార్టీ కార్యాలయంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించిన యాదాద్రి భువనగిరి జిల్లా బిజెపి నాయకులు రాష్ట్ర నాయకులు పాశం భాస్కర్, జిల్లా అధ్యక్షులు ఉటికూరి అశోక్ గౌడ్,రాష్ట్ర కౌన్సిలింగ్ మెంబర్ రచ్చ శ్రీనివాస్, ఏల చంద్రశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి చంద మహేందర్ గుప్తా, ఉపాధ్యక్షులు పన్నాల చంద్రశేఖర్ రెడ్డి, కార్యదర్శి కదూరి అచ్చయ్య , కిసాన్ మోర్చా అధ్యక్షులు ఫకీర్ రాజేందర్ రెడ్డి , ఎస్టీ మోర్చా అధ్యక్షులు కిషన్ నాయక్,యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యాల కుమారస్వామి, మోటకొండూరు మండల అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, తుర్కపల్లి అధ్యక్షులు మేకల శ్రీనివాస్ యాదవ్, బీబీనగర్ అధ్యక్షులు సదానందం గౌడ్ , ఆత్మకూరు(ఎం)అధ్యక్షులు గజరాజు కాశీనాథ్, నాయకులు చంద్రమౌళి,వంశీ లంకలపల్లి,ఎండీ చాంద్ పాషా, శ్రీనివాస్, శ్రీకాంత్, రమేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# అమన్ జిమ్ నాలుగో వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే10:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని అమన్ జిమ్ ఫిట్నెస్ సెంటర్ నాల్గవ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొని, కేక్ కట్ చేసి జిమ్ ట్రేట్కనర్ సయ్యద్ అస్లాంకు శుభాకాంక్షలు తెలిపిన భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత చెడువ్యసనాలకు బానిస కాకుండా,మానసికంగా శారీరకంగా ఉండడానికి వ్యాయామం చాలా అవసరమని ఇలాంటి జిమ్ సెంటర్లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు షేక్ హమీద్ పాషా, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మజహర్, తదితరులు పాల్గొన్నారు.



# కొనుగోలు కేంద్రాల తనిఖీ

**● రైతులు తెచ్చిన వడ్లను వెంటనే కొనుగోలు చేయాలి ● వడ్ల కొనుగోలు కేంద్రంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించవద్దని తహశీల్దార్ నాగరాజు**





**తొలి అక్షరం/నరసింహుల పేట మే 10:** మండలంలోని పెదనాగారం పి పి సి సెంటర్ కొనుగోలు సెంటర్లో తనిఖీలు నిర్వహించినట్లు స్థానిక తహశీల్దార్ సిహెచ్ నాగరాజు శనివారం తెలిపారు అనంతరం ఆయన మాట్లాడుతూ కొనుగోలు సెంటర్లో ఇన్చార్జి లకు కొనుగోలు చేసిన వడ్లను త్వరగా సంబంధించిన రైస్ మిల్లులకు వడ్లను పంపియాలని ఆయన అన్నారు పెద్ద నాగారం శేషయ్య రైస్ మిల్లును తనిఖీ చేసి వడ్లు త్వరగా దిగుమతి చేసుకోవాలని ఆదేశాలు ఇవ్వనైనది. రైతులు ఎండిన ధాన్యాన్ని తెచ్చి మద్దతు ధర పొందాలన్నారు. ధాన్యాన్ని బయటి వ్యక్తులకు అమ్మవద్దని, రైతు తెచ్చిన ప్రతి ధాన్యం గింజ తో సహా కొంటామన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో క్షేత్రస్థాయి పర్యవేక్షణ చేసి, రైతులకు ఇబ్బందులు కలగకుండా అధికారులకు ఆదేశించారు.హమాలీలను, కాంటాలను పెంచుకొని టార్పాలిన్లు, గన్నీ బ్యాగుల అందుబాటులో ఉంచుకోవాలన్నారు. తప్పిదాలతో కృత్రిమ సమస్యలను సృష్టించొద్దని ఐకెపిసెంటర్లకు ఆదేశించారు.

# మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్‌కి హార్దిక జన్మదిన శుభాకాంక్షలు

**● ఉప్పరిగడ్డ తండా మాజీ సర్పంచ్ చందు నాయక్**



**తొలి అక్షరం/షాద్ నగర్, మే 10:** రాజకీయాల్లో ఉండే వారికి ఆస్తులు, అంతస్థులు కొలమానం కావు, ప్రజాక్షేత్రం లో ఉంటు ఎప్పుడు ప్రజల ఆశీర్వాదం తో సేవా కార్యక్రమాలు చేసుకుంటూ ముందుకు సాగె వాడే నిజమైన నాయకుడు. నిత్యం ప్రజల్లో ఉంటూ వారి సేవా కొరకు తపన పడుతూ అభివృద్ధి యే లక్ష్యం గా ప్రజలే నా దేవుళ్ళు అంటూ ముందుకు సాగుతూ ఎప్పుడు ప్రజల గుండెల్లో చిరస్థాయి గా నిలిచిపోయే పేరు అంజన్న. మీరు వేసే ప్రతి అడుగు, గడిపే ప్రతి క్షణం పలికే ప్రతి పలుకు, చేసే ప్రతి ఆలోచన అనే ఆయుధం తో ముందుకు సాగాలని ఆ కలియుగ దైవం ఆశీస్సులతో మీరు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, ఉండాలని కోరుకుంటూ ఇలాంటి జన్మదిన వేడుకలు ఇంకా ఎన్నో ఎన్నెన్నో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ ఈ రోజు జన్మదినం జరుపుకుంటున్న అంజన్న కు హార్దిక జన్మదిన శుభాకాంక్షలు.

# అఖిల భారత చిరంజీవి యువత ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షుడు జనసేన నాయకులు “జరుపుల రాజు నాయక్

**● ప్రతి అభిమాని గుండెచప్పుడు పద్మ విభూషణ్ డాక్టర్ మెగాస్టార్ చిరంజీవి.. ● అఖిలభారత చిరంజీవి యువత వ్యవస్థాపకుడు రవణం సామి నాయుడు వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది**



**తొలి అక్షరం/షాద్ నగర్, మే 10:** హైదరాబాద్ లోని చిరంజీవి బ్లడ్ బ్యాంక్ మెగాస్టార్ చిరంజీవి సీనియర్ అభిమానులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా అఖిల భారత చిరంజీవి యువత మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షుడు జరుపుల రాజు నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజు నాయక్ మాట్లాడుతూ మెగాస్టార్ చిరంజీవి అభిమానిగా ఉండడం నా పూర్వజన్మ అదృష్టంగా భావిస్తున్నాను.నాకు ఊహ తెలిసినప్పటి నుంచి చిరంజీవి స్ఫూర్తిని నాలో నింపుకొని ఆయన మీద అభిమానంతో ఎన్నో సేవా కార్యక్రమాలు చేయడం జరిగింది. ఇకమీదట కూడా చిరంజీవి ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో నేను ముందుంటానని మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వారోత్సవాల నిర్వహిస్తున్న సందర్భంగా మెగా డాన్స్ మరియు మెగా పాటల పోటీలు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రాబోయే మెగాస్టార్ చిరంజీవి సినిమా విశ్వంభర ప్రజాధరణ పొంది మంచి విజయం సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ పెద్దలు పూజలు గౌరవనీయులు స్వామినాయుడు కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నానని తెలిపారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో ఆల్ ఇండియా అధ్యక్షులు మహేష్ స్వామి, నాయుడు తెలంగాణ అధ్యక్షులు వేల్పుల వెంకటేష్ రామ్ చరణ్ యువశక్తి ఎన్. గంగాధర్ మరియు ఈ కార్యక్రమంలో పాల్గొన్న సినీ నిర్మాతలు, దర్శకులు, రచయితలు, గాయకులు, అభిమాని శంకర్ నాయక్, జడ్చర్ల కృష్ణ, మహబూబ్నగర్ పాండు, రాష్ట్ర వ్యాప్తంగా షాద్ నగర్, ఉన్న మెగాస్టార్ చిరంజీవి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకున్ని పరామర్శించిన పిసిసి సభ్యులు రంజిత్ రెడ్డి



**తొలిఅక్షరం/నెక్కొండ మే 10:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిదిలోని పెద్దకోర్పోల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుడు బొడ్డు పెల్లి యాదగిరి తండ్రి లచ్చయ్య ఇటీవల మరణించగా పరామర్శించిన పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్, మండల కాంగ్రెస్ నాయకులు కుసుమ చెన్నకేశవులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, ళ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ జన్మదిన వేడుకలు

**● జన్మదినం శుభాకాంక్షలు తెలిపిన మోత్కూల గూడ టిఆర్ఎస్ పార్టీ నాయకులు**



**తొలి అక్షరం/షాద్ నగర్, మే 10:** రంగారెడ్డి జిల్లా,షాద్ నగర్ పట్టణంలోని రెడ్ రోజ్ ఫంక్షనల్ ఆవరణలో షాద్ నగర్ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వై అంజయ్య యాదవ్ జన్మదిన సందర్భంగా కేక్ కటింగ్ చేసి ఘనంగా వారి జన్మదినాన్ని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మోత్కూల గూడ గ్రామ పంచాయతీ బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ మలి ఉద్యమంలో తెలంగాణ రావడానికి నియోజకవర్గంలో ముందుండి తెలంగాణ ఉద్యమకారులను కార్యకర్తలు అందరినీ కలుపు కొని పోయి తెలంగాణ ఉద్యమాన్ని నడిపిన వ్యక్తి అని, తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత రెండు పరిగాయాలు శాసనసభ్యులుగా ఉండి నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేయడం జరిగింది అన్నారు. ప్రస్తుతం ప్రతిపక్షంలో ఉన్నా కూడా కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ, కార్యకర్తలకు మనోధైర్యాన్ని ఇస్తున్న వ్యక్తి అని రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని, ఆయుష్ ఆరోగ్యాలతో రానున్న రోజుల్లో ఉన్నత పదవులు పొందాలని అందరూ కొనియాడడం జరిగింది.పాల్గొన్న మోత్కూల గూడ గ్రామ పంచాయతీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జెట్ట రమేష్, మాజీ సర్పంచ్ వానరసి ఎల్లమ్మనరసింహ,జెట్ట చెన్నకేశవులు,బీర్ల మహేష్,బీర్ల శంకర్, ఈర్మల కుమార్, టిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# తహసిల్దార్ చొరవతో... ధాన్యం బస్తాల తరలింపు...



**తొలి అక్షరం/నెల్లికుదురు/మే 10:** అన్నదాతలు ఆరుగాలం శ్రమించి పండించిన పంట ను విక్రయించాలంటే వారికి తలకు మించిన భారం అవుతున్నది, ప్రభుత్వం ధాన్యం కొనుగోలు పిఎసిఎస్ ఐకెపి ద్వారా చేపట్టినప్పటికీ నిర్వాహకుల సెంటర్ ఇన్చార్జిల నిర్లక్ష్యంతో సమయానికి కాంటాలు కాక బస్తాలు తరలింపు అస్తవ్యస్తంగా మారి అన్నదాతలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నది. శనివారం మండలంలోని అన్ని కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు పక్రియ సరళిని స్థానిక తహసీల్దార్ కోడి చింతల రాజు పర్యవేక్షించి స్వయంగా దగ్గరుండి ధాన్యం తరలింపుకు శ్రీకారం చుట్టారు. కొనుగోలు చేసిన ధాన్యంను పూర్తిగా సంబంధిత రైస్ మిల్లులకు తరలించబడి. మిగిలిన ధాన్యాన్ని కూడా వేగంగా తరలించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడంతో అన్నదాతలు ఆనందం వ్యక్తం చేశారు.నెల్లికుదురు పిఎ సిస్ కేంద్రం లో కొనుగోలు చేసిన ధాన్యంను రైస్ మిల్లుకు తరలించగా, రైతుల నుంచి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు సెంటర్ ఇన్చార్జిలను నిర్వాహకులను హెచ్చరించారు.రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరించి ధాన్యం నిల్వలు తరలింపు పక్రియను సమస్యను నివారించేందుకు అధికారులు పటిష్టమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు.

# దేనికోసం,ఎవరికోసం అందాల పోటీలు?

**● విద్యార్థుల సమస్యలు పరిష్కారం చూపకుండా కార్యక్రమాలేలా? ● మిస్ వరల్డ్ పోటీలపై రంగారెడ్డి జిల్లా ఏఐఎస్ఎఫ్ సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్. ● భారతదేశ పాకిస్తాన్ యుద్ధంలో ఇదొకటి అందాల పోటీ తెలంగాణలో జర ఆలోచించండి ప్రజల్లారా...**



**తొలి అక్షరం/షాద్ నగర్, మే 10:** దేశం శత్రు దేశం అయినా పాకిస్తాన్ తో యుద్ధం చేస్తుంటే ఇక్కడ తెలంగాణ లో మాత్రం మిస్ వరల్డ్(అందాల)పోటీలను నిర్వహించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నిస్తున్నారు. రంగారెడ్డి జిల్లా ఏఐఎస్ఎఫ్ సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్...నేటి నుండి హైదరాబాద్ లో ప్రారంభం కానున్న మిస్ వరల్డ్ పోటీలపై మీడియా ద్వారా ఘాటుగా స్పందించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ,,,ఒకవైపు తెలంగాణ లో విద్యార్థులు అనేక సమస్యలు,ఇబ్బందులు పడుతుంటే,ఇంకోవైపు దేశంలో పాకిస్తాన్ తో యుద్ధం చేస్తుంటే తెలంగాణ రాష్ట్రంలో మాత్రం ముఖ్యమంత్రి కి అందాల పోటీలు నిర్వహించాల్సిన అవసరం ఏంటని సూటిగా ప్రశ్నించారు.ఒకవైపు అభివృద్ధి కోసం నిధులు పుట్టడం లేదంటూనే మరోవైపు కోట్లు ఖర్చు చేసి అందాల పోటీలను నిర్వహించాల్సిన అవసరం ఎందుకని అన్నారు.అందాల పోటీల ద్వారా యువతకు,విద్యార్థులకు, ప్రజలకు ఎలాంటి సందేశం ఇస్తున్నారని మీడియా ద్వారా ప్రశ్నిస్తున్నారు.ఒకవైపు భారతదేశంలో పాకిస్తాన్ యుద్ధంలో వీర జవాన్లు ఆర్మీలో వీర మరణం పొందుతుంటే ఈ తెలంగాణ రాష్ట్రానికి అందాల పోటీ కావాల్సి వచ్చిందా అంటూ హెద్దెవా చేశారు.ఒకవైపు ఆర్మీ జవాన్లు దేశం కోసం యుద్ధం చేస్తుంటే ఈ తెలంగాణ రాష్ట్రంలో మిస్ వరల్డ్ అందాల పోటీ చేయడం చాలా సిగ్గుచేటని రాష్ట్ర ప్రభుత్వంపై అగ్రహాం వ్యక్తం చేశారు.భారతదేశంలో ఏం జరుగుతుంది,తెలంగాణ రాష్ట్రంలో ఏం జరుగుతుంది ప్రజలారా కొంచెమైనా ఆలోచించండి అని అన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన పిసిసి సభ్యులు రంజిత్ రెడ్డి



**తొలిఅక్షరం/నెక్కొండ మే10:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం నక్కలగుట్ట తండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఆంధ్ర శ్రీను కుమారుడు సాయి -శ్రీవాణి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన పీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్, మండల కాంగ్రెస్ నాయకులు కుసుమ చెన్నకేశవులు ,మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, నక్కలగుట్ట తండ కాంగ్రెస్ నాయకులు కుర్ర శీను, వీరు నాయక్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సైనికుడి కోసం మనమిచ్చే ఒక రక్తం బొట్టు.... దేశానికి మన భక్తిని చాటే ఓ చిహ్నం లాంటిది

- మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ జన్మదిన సందర్భంగా పెద్ద సంఖ్యలో రక్తదానం చేసిన అభిమానులు
- షాద్ నగర్ పట్టణం రెడ్ రోజ్ ఫంక్షనల్ లో ఏర్పాటుచేసిన రక్త దాన శిబిరానికి అపూర్వ స్పందన
- దేశ సైనికుల కోసం స్వచ్ఛందంగా రక్తాన్ని దానం చేసిన యువకులు, నాయకులు
- రక్తదాతలను మనస్ఫూర్తిగా అభినందించిన మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్
- రక్తదాన శిబిర ఆవరణలో శత్రుదేశం కాల్పుల్లో వీరమరణం పొందిన అమర సైనికులకు నివాళులు అర్పించిన నేతలు





**తొలి అక్షరం/ఫరూక్ నగర్, మే 10:** మన దేశం కోసం, మనకోసం ప్రాణాలను అడ్డుపెట్టి శత్రుదేశంతో పోరాడుతున్న భారత సైనికులకు మనమందరం అండగా నిలిచే సమయం వచ్చిందని మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ అన్నారు. తన జన్మదినం సందర్భంగా షాద్ నగర్ పట్టణంలోని రెడ్ రోజ్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన అనంతరం మాట్లాడారు. 146 మంది స్వచ్ఛందంగా రక్తదానం ఇవ్వడం జరిగింది. శత్రు దేశమైన పాకిస్తాన్ ప్రభుత్వం కుట్ర పూరితతో, ఐక్యరాజ్యసమితి సైతం ఆదేశాలను సైతం లెక్కచేయకుండా, దేశ సరిహద్దు ప్రాంతాలలో కాల్పులకు పాల్పడుతూ అమాయక ప్రజల ప్రాణాలతో పాటు భారత సైనికుల ప్రాణాలను తీసుకోవడం అత్యంత బాధాకరమని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. మన సాయుధ దళాల పోరాటపటిమ తీరుతో దేశ ప్రజలు గర్విస్తున్నారని, ఇదే సమయంలో మనమందరం దేశానికి, దేశ సైనికులకు అండగా ఉండాలని పిలుపునిచ్చారు. యుద్ధంలో పోరాడుతూ ఎంతోమంది సైనికులు తీవ్ర గాయాలపాలై, రక్తలేమితో ఇబ్బందులకు గురవుతారని, సైనికులకు అండగా నిలిచేందుకు అన్ని వర్గాల ప్రజలు రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. నా జన్మదినం సందర్భంగా పెద్ద సంఖ్యలో, స్వచ్ఛందంగా వివిధ గ్రామాల యువకులు, కార్యకర్తలు రక్తదానం చేయడం చాలా సంతోషకరమని అభిప్రాయపడ్డారు. దాతలు ఇచ్చే రక్తం దేశ సైనికుల కోసం వినియోగించేలా రక్తదాన శిబిర నిర్వాహకులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు. ఊహించిన దాని కంటే పెద్ద మొత్తంలో తమ రక్తాన్ని దానం చేసేందుకు పార్టీ కార్యకర్తలు, నాయకులు, యువకులు ముందుకు రావడం అభినందనీయమని, దాతల పనితీరు ఆదర్శనీయమని కొనియాడారు. ఈ ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బీఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు పాల్గొన్నారు.

# రైతులు కష్టపడి పండించిన పంట పశువుల దాణగా మారుతున్న వైనం

- అధికారుల నిర్లక్ష్యమా
- ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యం
- రైతులకు అన్యాయం జరుగుతున్న పట్టించుకోని ప్రభుత్వం
- పలు సంఘాల నాయకులు డిమాండ్



**తొలి అక్షరం/నర్సింహులపేట మే 10:** రైతులు చెమటోర్చి పండించిన పంట మండల కేంద్రంలోని పి.ఎ.సి.ఎస్ కొనుగోలు కేంద్రానికి అమ్మకానికి తీసుకురాగా గత 20 రోజుల నుండి సరిగా కాంటాలు నడవకపోవడం, తేమశాతం రాలేదన్న వివిధ కారణాలతో కొర్రీలు పెట్టడంతో రైతులు వడ్ల రాశులు అక్కడే ఆరబోయడంతో అక్కడే మూలుగుతున్నాయి, సిబ్బంది కొరతతో సరైన పర్యవేక్షణ లేకపోవడం, వెరసి రైతులు పండించిన పంట పశువులకు దాణగా మారడంతో రైతులు కన్నీటి పర్యంతమవుతున్నారు . ఇకనైనా సిబ్బంది, త్వరగా కాంటాలు అయ్యేలా చూడాలని వడ్లరాశులకు కాపలాగా ఉండి పండించిన పంట పశువులకు దాణగా మారకుండా చూడాలని రైతులు వేడుకుంటున్నారు

# కొండెక్కిన చికెన్ ధరలు.. కేజీ రేట్ ఎంతో తెలిస్తే నోరెళ్లబెట్టాల్సిందే!

- కిలో చికెన్ 300 మార్కెట్లో ...
- పేద ప్రజలు కొనలేని పరిస్థితిలో చికెన్ ధరలు



**తొలి అక్షరం/నరసింహుల పేట మే 10:** తెలంగాణలో చికెన్ ధరలు ఇటీవల కాలంలో గణనీయంగా పెరిగాయి. కిలో చికెన్ ధర రూ. 300 దాటి, కొన్ని ప్రాంతాల్లో రూ. 320 కి కూడా పెరిగింది. ఈ ధరల పెరుగుదలకు ప్రధాన కారణం ఎండాకాలం మరియు కోళ్ల ఉత్పత్తిలో తగ్గుదల.చాలా మందికి ముక్క లేనిదే ముద్ద దిగదు. వారానికి కనీసం రెండు సార్లైనా తినకుండా అస్సలు ఉండలేరు. ప్రస్తుతం ఎండాకాలం కావడంతో కోళ్ల ఉత్పత్తి గణనీయంగా పడిపోవడంతో జిల్లాలో చికెన్ ధరలు భారీగా పెరిగిపోయాయి. దీంతో ఈ విషయం తెలుసుకున్న మాంసం ప్రియులు బెంబేలెత్తిపోతున్నారు. కోళ్ల ఫారం వారు హోల్‌సేల్ వ్యాపారులకు సరఫరా దారులు రూ.200 ధర నిర్ణయించగా, రిటైలర్లకు రూ. 250 వరకూ విక్రయిస్తున్నారు. బహిరంగ మార్కెట్‌లో బాయిలర్ కోడి కేజీ హోల్‌సేల్ ధర రూ. 200 కాగా చికెన్ కేజీ 300, బోన్‌లెస్ రూ.400 వరకూ విక్రయిస్తున్నారు. అయితే కోళ్ల కొత్త బ్యాచ్ వచ్చే వరకు ఇవే ధరలు ఉంటాయని వ్యాపారులు తెలిపారు. చికెన్ రేట్లు కొండెక్కడంతో వ్యాపారులు కోళ్ల ఫారంలో ఉన్న కేజీన్నర దాటిన వాటిని విక్రయిస్తున్నారు. చికెన్ రేట్లు పెరుగుతున్నా విక్రయాలు మాత్రం తగ్గడం లేదు. అంతేకాకుండా ఈ ధరలు జూన్ నెలాఖరు వరకు కొనసాగే అవకాశం ఉన్నట్లు సమాచారం.

# వృద్ధాశ్రమ వృద్ధులకు చీరల పంపిణీ

- మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ జన్మదినం సందర్భంగా చీరల పంపిణీ చేసిన మురళి కృష్ణ యాదవ్, ఈటె గణేష్





**తొలి అక్షరం/షాద్ నగర్, మే 10:** మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ జన్మదినాన్ని పురస్కరించుకొని శనివారం షాద్ నగర్ పట్టణంలోని అయ్యప్ప కాలనీలో గల నవోదయ వృద్ధాశ్రమ వృద్ధులకు చీరలు పంపిణీ చేశారు. ఏడవ వార్డు బీఆర్ఎస్ అధ్యక్షుడు కల్వగురి వెంకటేష్ గుప్తా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ సేవా కార్యక్రమంలో యువ నాయకుడు వై. మురళీకృష్ణ యాదవ్, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ఈటె గణేష్ లు పాల్గొని వృద్ధులకు చీరలు అందజేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్ని వర్గాల ప్రజలు తమకు తోచిన విధంగా సామాజిక సేవా కార్యక్రమాలలో భాగస్వాములు అవ్వాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సెలర్ యుగంధర్ నాయకులు దేవేందర్ యాదవ్, లంకాల రాఘవేందర్ రెడ్డి, పిన్నమోని గోపాల్, అభిలాష్, భాస్కర్ పటేల్, రాజు తదితరులు ఉన్నారు.

# 14వ వార్డ్ మాజీ కౌన్సిలర్ బచ్చలి నరసింహా ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ జన్మదిన వేడుకలు

- ముఖ్యఅతిథిగా విచ్చేసిన బిఆర్ఎస్ యువ నాయకుడు మురళి యాదవ్
- ఫరూక్ నగర్ గవర్నమెంట్ హాస్పిటల్ నందు పాలు, పండ్లు, బ్రెడ్ పంపిణీ
- ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ జన్మదిన సందర్భంగా రక్తదానం చేసిన 14వ వార్డ్ మాజీ కౌన్సిలర్ బచ్చలి నర్సింహ




**తొలి అక్షరం/ఫరూక్ నగర్,మే 10:** 14వ వార్డ్ మాజీ కౌన్సిలర్ బచ్చలి నర్సింహ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక గవర్నమెంట్ హాస్పిటల్ నందు పాలు,పండ్లు, బ్రెడ్ హాస్పటల్లోని రోగులకు పంపిణీ చేశారు. 14వ వార్డ్ మాజీ కౌన్సిలర్ బచ్చలి నరసింహ రక్తదానం చేశారు. అధిక సంఖ్యలో యువకులు రక్తదానం చేసి తమ నాయకుని పై ఉన్న అభిమానం చాటుకున్నారు. తమ నాయకుడు ఎల్లప్పుడూ అష్టైశ్వర్యాలతో సుఖ సంపాదలతో తన జీవితమే ప్రజా శ్రేయస్సుకై అహర్నిశలు ప్రజాసేవే తత్పరతగా అందరి గుండెల్లో నిలిచిపోయే అంజయ్య యాదవ్ కు జన్మదిన శుభాకాంక్షలు పలువురు నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో షాద్నగర్ పట్టణ మాజీ మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్, వంకాయల నారాయణరెడ్డి, ఈట గణేష్, కడెంపల్లి శ్రీను, దామోదర్ యాదవ్ బిఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఏఐటియుసి సమ్మె వాల్ పోస్టర్ ఆవిష్కరణ

**తొలి అక్షరం/మహబూబాద్ జిల్లా బ్యూరో మే 10:** ఈనెల 20 న జరుగుతున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె వాల్ పోస్టర్ ఆవిష్కరించి ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష.కార్యదర్శులు బి. అజయ్ సారధి రెడ్డి,రేషపల్లి నవీన్ లు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఏఐటీయూసీ తో పాటు అన్ని కార్మిక సంఘాలు. దేశవ్యాప్త సమ్మెలో పాల్గొంటున్నయన్నారు. స్వతంత్రం కంటే ముందు సాధించుకున్న. కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తున్న బిజెపి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పడానికి మే 20న జరప తల పెట్టినటువంటి సమ్మెకు ఇప్పటికే అన్ని కార్మిక సంఘాలు జిల్లా సదస్సులు ప్రచార కమిటీలు సదస్సులు.సెమినార్లు. ఏర్పాట్లు చేస్తూ సమ్మెను జయప్రదం చేయాలని తెలుపుతున్నారు నరేంద్ర మోడీ ప్రభుత్వం 11 సంవత్సరాలుగా కార్మికులు సాధించుకున్న హక్కులను నిర్వీర్యం చేస్తూ భారతదేశానికి స్వతంత్రం రాకముందు సాధించుకున్న చట్టాలతో పాటు స్వతంత్ర అనంతరం సాధించుకున్న హక్కులను, చట్టాలను నిర్వీర్యం చేసే ప్రయత్నంలో కార్మికులందరూ సమ్మె బాట పట్టవలసి వస్తుందన్నారు. ఢిల్లీలో రైతు చట్టాలకు వ్యతిరేకంగా ఆందోళన కొనసాగిన విషయం యావత్ దేశానికి తెలుసు అన్నారు. ఆ సందర్భంగా మోడీ క్షమాపణ చెప్పినప్పటికీ కూడా ఆ చట్టాలతో పాటు కార్మిక చట్టాలను మరింత నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తున్న నేపథ్యంలో కార్పొరేట్ కనుకూలంగా నరేంద్ర మోడీ విధానాలు ఉన్నాయన్నారు కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్లు తీసుకొచ్చే ప్రయత్నాన్ని విరమించుకోకపోతే సంఘటిత రంగం అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులందరూ బిజెపి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పక తప్పదు అన్నారు. కార్యక్రమంలో వారిపల్లి వెంకన్న,మంద శంకర్,వెలుగు శ్రావణ్,ఎస్కే జానీ,వెంపటి రాములు, పుచ్చకాయల మధుసూదన్, గాదం శ్యాం ప్రసాద్,దొనికిని రమేష్, గుండోజు రమేష్ తదితరులు పాల్గొన్నారు.






# డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు జన్మదినం నాడు ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేసిన బిజెపి నాయకులు

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే10:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు జన్మదినం సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్, భూత్ అధ్యక్షులు లోడి వెంకటయ్య, యాస వెంకటరెడ్డి, బిజెపి నాయకులు బబ్బూరి శివలింగం గౌడ్, యాస శ్రీనివాస్ రెడ్డి, పరకాల రాంబాబు గౌడ్, నాతి ప్రభాకర్ గౌడ్,గడ్డం స్వామి గౌడ్, ఎలిమినేటి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రుల చేతుల మీదుగా ఉత్తమ డాక్టర్ అవార్డు అందుకున్న డాక్టర్ మొహమ్మద్ ఓవైస్




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే10:** హైదరాబాద్ లో రాజ్ న్యూస్ వారి విస్సా హెల్త్ ఛానల్ ప్రారంభోత్సవ కార్యక్రమం భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణానికి చెందిన డాక్టర్ ఓవైస్ ( పిజీషియాన్)రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా ఉత్తమ డాక్టర్ అవార్డు అందుకున్నారు.ఈ సందర్భంగా డా. ఓవైస్ మాట్లాడుతూ జిల్లా, పట్టణ మరియు పరిసర ప్రాంతాల చెందిన ప్రజలకు మంచి వైద్యం అందిస్తూ,అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ అనేక సేవా కార్యక్రమాలు చేసిన సందర్భంలో నన్ను గుర్తించి ఉత్తమ డాక్టర్ అవార్డు ఇవ్వడం చాలా సంతోషం ఉందని తెలిపారు.

# బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే10:** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి ధర్మారం కర్వల్ గడ్డ నుండి బిల్యా నాయక్ తండ వరకు బీటీ రోడ్డు పనులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య శంకుస్థాపన చేశారు. గిరిజన ప్రాంత వాసులు ఎన్నో రోజుల నుండి కలలు కంటున్న రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించడంతో సంతోషం వ్యక్తం చేసారు.తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న సన్నబియ్యం వస్తున్నాయా అడిగిన ఎమ్మెల్యేకు మహిళలు బియ్యంవస్తున్నాయి.చాలాబాగున్నాయని ఆనందం వ్యక్తం చేశారు.

# ధర్మవరం సుబ్బారెడ్డికి గన్ మెన్‌ల కేటాయింపు..

**తొలి అక్షరం/డోన్ మే 10:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి కి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వన్ ప్లస్ వన్ గన్ మెన్ లను కేటాయించింది. ఆమేరకు శనివారం నుంచి భద్రతా సిబ్బంది విధులు చేపట్టారు.

# గోదావరి జల సాధన కోసం ప్రాణ త్యాగానికైనా సిద్ధం

**● సీతారామ ప్రాజెక్ట్ పై న్యాయ పోరాటం చేస్తాం ● గోదావరి జల సాధన సమితి చైర్మన్.... విశ్వ జంపాల**



**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 10:** గోదావరి జల సాధన సమితి (సీతారామ ప్రాజెక్ట్ న్యాయ పోరాట కమిటీ) ఆవిర్భావ సభలో వెల్లడి. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాల ఉమ్మడి సరిహద్దు ఏజెన్సీ గిరిజన ప్రాంతాల బీడు భూములకు గోదావరి జలాలు సాధించేందుకు ప్రాణ త్యాగానికైనా సిద్ధమని తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు గోదావరి జలసాధన సమితి చైర్మన్ విశ్వ జంపాల వెల్లడించారు.శనివారం గార్ల మండల కేంద్రంలోని అంబేద్కర్ భవన్లో తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రముఖ న్యాయవాది విశ్వ జంపాల అధ్యక్షతన తెలంగాణ విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో గోదావరి జల సాధన సమితి (సీతారామ ప్రాజెక్ట్ న్యాయ పోరాట కమిటీ) ఆవిర్భావ సదస్సు జరిగింది. ఈ ఆవిర్భావ సదస్సులో విశ్వ మాట్లాడుతూ గత 75 సంవత్సరాలుగా ఏజెన్సీ గిరిజన ప్రాంతాలకు సాగు, త్రాగు నీరు అందించడంలో ప్రభుత్వాలు పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పడితే ఏజెన్సీ ప్రజల సాగు త్రాగునీటి అవసరాలు తీరుతాయని ఏజెన్సీ ఆదివాసి గిరిజన ప్రజలు ఎంతో విశ్వాసంతో తెలంగాణ ఉద్యమాన్ని నడిపించారని గుర్తు చేశారు.తెలంగాణ వచ్చిన తర్వాత 2016లో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ రోళ్ళపాడు వద్ద సీతారామ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసి ఈ ప్రాంత ప్రజలకు సాగు త్రాగు నీరు అందిస్తామని వాగ్దానం చేశారన్నారు. ఆ తర్వాత కొందరి రాజకీయ అవసరాల కోసం సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ బలి పశువుగా మారిందని విశ్వ ఆవేదన వ్యక్తం చేశారు. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ రీడిజైన్, రీఇంజనీరింగ్, రీఎస్టిమేషన్ అంతా ఒక కుట్రపూరిత చర్యని, ఈ ప్రాజెక్టు అవినీతి అక్రమాలకు నెలవుగా మారిందని ఆరోపించారు. టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన తప్పిదాన్ని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగించడం సరైనది కాదని ఆయన పేర్కొంటూ ఆ తప్పిదాన్ని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సరిచేయాల్సిన అవసరం ఉందని ఆయన నొక్కి చెప్పారు.ఏజెన్సీ గిరిజన ప్రాంతాలకు గోదావరి జల సాధన కోసమే గోదావరి జలసాధన సమితి ఏర్పాటు చేసిన్నట్లు ఆయన వెల్లడించారు. సీతారామ ప్రాజెక్ట్ బాధిత ప్రాంతాలలో ప్రజలకు పూర్తి అవగాహన కల్పించి ప్రజా ఉద్యమంతో పాటు న్యాయపోరాటం చేస్తామని ఆయన తెలిపారు.సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ రాజకీయ వ్యక్తిగత స్వార్ధ ప్రయోజనాల కోసమే సీతారామ ప్రాజెక్టును దారి మళ్ళించడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుండా వెంకటరెడ్డి మాట్లాడుతూ ఏజెన్సీ గిరిజన ప్రాంతాలు సాగు తాగునీరు లేక తీవ్ర నీటి సమస్యను ఎదుర్కొంటుంటే రెండు పంటలు పండుతున్న నాగార్జునసాగర్ ఆయకట్టుకు సీతారామ ప్రాజెక్టు నీళ్లను మళ్ళించడం దుర్మార్గమైన చర్యని అన్నారు. సిపిఎం మండల కార్యదర్శి అలువాల సత్యవతి మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాలకు గోదావరి జలాలు వచ్చే వరకు పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు గుగులోత్ సక్రు మాట్లాడుతూ సీతారామ ప్రాజెక్ట్ మొదటి డిపిఆర్ అమలు చేస్తూ ఏజెన్సీ గిరిజన ప్రాంతాలకు త్రాగు, సాగు నీళ్లు ఇవ్వాలని అన్నారు. టిఆర్ఎస్ మండల కార్యదర్శి పానుగంటి రాధాకృష్ణ మాట్లాడుతూ సీతారామ ప్రాజెక్ట్ లో జరుగుతున్న అక్రమ నీళ్ల తరలింపు పై, అవినీతి అక్రమాలపై ప్రభుత్వం న్యాయ విచారణ చేపట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మాజీ సర్పంచ్ గంగావతి లక్ష్మణ్ నాయక్, సిపిఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న, బహుజన సాహిత్య వేదిక జిల్లా అధ్యక్షులు వజ్రం నాగేశ్వరరావు, సిపిఎం సీనియర్ నాయకులు కందునూరి ఈశ్వర్ లింగం, తెలంగాణ గిరిజన సంఘం జిల్లా నాయకులు హరినాయక్ వివిధ పార్టీల ప్రజాసంఘాల నాయకులు మాలోత్ మాన్య నాయక్, కత్తి బాలరాజు, వల్లపుదాసు వెంకటేశ్వర్లు, ఎస్.కె యాకుబ్ పాషా, మాగం లోకేష్, అంకెపాక కిరణ్, కే.రిత్విక్‌లు పాల్గొన్నారు.

# వడదెబ్బతో ఫీల్డ్ అసిస్టెంట్ మృతి

**● కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన ప్రభుత్వ అధికారులు**





**తొలి అక్షరం/నర్సింహులపేట,మే. 10:** వడదెబ్బతో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ మృతి చెందిన సంఘటన శనివారం నర్సింహులపేట మండల కేంద్రంలో జరిగింది. వివరాల్లోకి వెళితే నర్సింహులపేట మండలకేంద్రంలో జాతీయ ఉపాధి హామీ పథకం క్రింద గ్రామంలోని చిత్తుకుంట లో మరియు పెద్దగుట్ట ప్రదేశాలలో ఉపాధి కూళీలు పనిచేస్తుండగా శుక్రవారం ఉదయం ఫీల్డ్ అసిస్టెంట్ తూడి మాణిక్యం తండ్రి : సత్తయ్య వయస్సు :51 సం. లు కూళీలు చేసే పనులను పరిశీలిస్తూ, కూలీల హాజరును ఆన్ లైన్ లో నమోదు చేయుటకై వెళ్ళిగా ఎండ దెబ్బ తగిలి అస్వస్థతకు గురై పని ప్రదేశంలో కూలగిల పడిపోయాడు. అది గమనించిన ఉపాధి కూలి సుమన్ వెంటనే ఫీల్డ్ అసిస్టెంట్ మాణిక్యం ను బైకు పై ఇంటికి తరలించగా మృతిని భార్య తూడి కళ్యాణి గ్రామీణ వైద్యునిచే చికిత్స అందించింది. ఆరోగ్యం కుదుట పడింది మంచిగానే వున్నాడనుకొన్నారు. కానీ అదే రోజు మద్య రాత్రి శ్వాస ఇబ్బందిగా ఉందని, చెప్పడంతో కుటుంబ సభ్యులు 108 వాహనంలో మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శనివారం తెల్లవారుజామున గం. 12-56 నిమిషములకు మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారని మృతుని భార్య కళ్యాణి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చెస్తున్నట్లు ఎస్ ఐ మాలోతు సురేష్ తెలిపారు. మృతి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ మాణిక్యం కి భార్య ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. మృతి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ దహన సంస్కారాలకై స్థానిక ఎం పి డి ఓ కిన్నెర యాకయ్య రూ. 20,000/-లు కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి, వెంకటేశ్వర్లు.ఏ పి ఓ, టీ ఏ లు, దంతాలపల్లి. నరసింహులపేట. ఫీల్డ్ అసిస్టెంట్ లు మరియు ఈ జీ ఎస్ సిబ్బందితో పాటు ఉపాధి కూళీలు పాల్గొని తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# ఆపద కాలంలో ఆర్మీకి అండగా బీర్ల అయిలయ్య కుమారుడు బీర్ల శివమణి

**● కిడ్డి బ్యాంకు నుండి లక్ష రూపాయలను భారత ఆర్మీకి అందజేస్తున్న బీర్ల అయిలయ్య కుమారుడు బీర్ల శివమణి**

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే10:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టలో ఆర్మీ రక్షణ నిధికి ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కుమారుడు బీర్ల శివమణి అనే బాలుడు తను కిడ్డి బ్యాంక్ నుంచి లక్ష రూపాయల విరాళం అందజేయనున్నారు. కలెక్టర్ హనుమంత రావుతో ఫోన్ లో మాట్లాడుతు సోమవారం రోజు కలెక్టర్ కార్యాలయంలో ఆర్మీ సైనికుల కోసం లక్ష రూపాయలు అందిస్తామని అన్నారు.రేవంత్ రెడ్డి ఆదేశాలతో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఆర్మీ రక్షణ నిధికి నెల జీతంతో పాటు బీర్ల ఫౌండేషన్ నుండి రక్షణ శాఖకు అందిచనున్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య.






# నేడు మాతృ దినోత్సవ శుభాకాంక్షలు

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే10:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ కవయిత్రి మంజుల పత్తిపాటి కలనుంచి జాలువారిన కవిత తేదీ:11-05-2025రోజున మాతృదినోత్సవం ఈసందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ ఈ కవితను విడుదల చేసారు.కవిత:తన గర్భం నుండి భూమి మీదకి తీస్కుకొచ్చి లోకాన్ని పరిచయం చేస్తుంది అమ్మ..!కనులు తెరిచిన క్షణం నుంచి చివరి దుప్పటి కప్పుకొనే వరకు బంధం కోసం కుటుంబం కోసం అందరికి ఆత్మీయత పంచి, అహర్నిశలు కష్టించి, తన ఇంటిని నందనవనం చేస్తుంది అమ్మ..! నీడలా వెన్నంటే ఉంటూ జ్ఞానాన్ని అందించే సరస్వతీ దేవిలా పెంచుతుంది అమ్మ..!గురువులా లోకం పోకడలు, నవసమాజ నిర్మాణానికి అవసరమైన అన్ని అర్హతలుకలిగి ఉన్న ఒక బాధ్యత గల పౌరురాలుగా, పౌరుడిగా పెంచుతుంది అమ్మ..!తొలి అడుగు తానై నడిపిస్తు మంత్రిగా, మార్గదర్శిగా లోపాల్ని సరిదిద్దుతూ మన జీవితానికి పునాదులు ఏర్పరుస్తు పెంచుతుంది అమ్మ..!పచ్చని చెట్ల మద్య గంతులు వేసే జింకపిల్లలా పెంచుతుంది అమ్మ..!తరతరాల చరిత్రకు సాక్ష్యం అమ్మ, అమ్మ లేకపోతే జననం లేదు. అమ్మ లేకపోతే గమనం లేదు. అమ్మ లేకపోతే సృష్టిలో జీవం లేదు. అమ్మ లేకపోతే అసలు సృష్టే లేదు".. కంటిపాపలా కాపాడే అమ్మకి మాతృ దినోత్సవ శుభాకాంక్షలతో..మంజుల పత్తిపాటి (కవయిత్రి).

## భారత దేశం పాకిస్తాన్ దేశంపై జరుపుతున్న ఆపరేషన్ సింధూర్ కథనాలు ఆసక్తిగా చదువుతున్న ప్రజలు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే10:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఆత్మకూరు(ఎం) మండలం మొరిపిరాల గ్రామంలో పాకిస్థాన్ బరితెగింపుకు భారత దేశ సైన్యం కల్నల్ సోనియా ఖురేషి వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ ల నేతృత్వంలో పాకిస్తాన్ కు గుణపాఠం చెప్పడానికి నిర్వహిస్తున్న ఆపరేషన్ సింధూర్ కు సంబంధించి వివిధ దినపత్రిక ల్లో వచ్చిన వార్త కథనాలు పలువురు ప్రజలు ఆసక్తిగా చదువుతూ పాకిస్తాన్ కు బుద్ధి చెప్పాలని తమ ప్రాణాలని పణంగా పెట్టి దేశ రక్షణ కోసం శ్రమిస్తున్న సైన్యానికి దేశం మొత్తం అండగా నిలుస్తుందని అన్నారు.

## మృతుడు ఎరుకల కేశవులు కుటుంబానికి కేహెచ్చ్ఆర్ ఫౌండేషన్ ద్వారా 5వేల ఆర్థిక సహాయం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే10:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం రాఘవాపురం గ్రామానికి చెందిన ఎరుకల కేశవులు శనివారం రోజున మరణించడం జరిగింది. వారి కుటుంబానికి కె హెచ్ ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో 5000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఎరుకల యతిశ్వర్, కాటం నరేష్, వెంకటేష్, శ్రీశైలం, నరేంద్ర, ఈశరయ్య, అంజయ్య, దుర్గయ్య, అహ్మద్, కిషన్, శ్రీను, శ్రీరాములు, మహేష్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కాసిపేట మండల బిజెపి అధ్యక్షుడిగా సూరం సంపత్ కుమార్ నియామకం

**తొలి అక్షరం/కాసిపేట:** మంచిర్యాల జిల్లా కాసిపేట మండల : మంచిర్యాల జిల్లా బిజెపి కార్యాలయంలో జిల్లా ఎన్నికల ప్రబారి బద్దంలింగారెడ్డి, జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో రెండోసారి కాసిపేట మండల అధ్యక్షులుగా సూరం సంపత్ కుమార్ నియమించరూ ఈ కార్యక్రమానికి జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం అశోక్, రాష్ట్ర బీజేవైఎం నాయకులు తుల ఆంజనేయులు, జిల్లా పదాధికారు కార్యకర్తలు పాల్గొనరూ,కాసిపేట మండల బిజెపి అధ్యక్షుడిగా రెండవ సారి ఎన్నికైన సూరం సంపత్ కుమార్.మంచిర్యాల జిల్లా బిజెపి కార్యాలయంలో జిల్లా ఎన్నికల ప్రబారి బద్దంలింగారెడ్డి , జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో అయినను శాలువా తో సత్కరించి నియామక పత్రాన్ని అందించారు .జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం అశోక్ , రాష్ట్ర బీజేవైఎం నాయకుడు తుల ఆంజనేయులు, జిల్లా నాయకులు ఉన్నారు.

## సరస్వతి పుష్కర ఏర్పాట్లను పర్యవేక్షణ పరిశీలనలో అధికారులు

**తొలి అక్షరం/కాళేశ్వరం : మే 10 :** కాలేశ్వరంలో సరస్వతి పుష్కరాల ఏర్పాట్లు చివరి దశకు చేరుకున్నాయని, సరస్వతి పుష్కరాల ప్రారంభానికి ఇంకా కొన్ని రోజులు మాత్రమే మిగిలుండటంతో శనివారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరే ఘాట్, సరస్వతి మాతా విగ్రహం, జాన దీపం, స్టాళు ,, పుష్కర స్నానాలు ఆచరించే నది ప్రాంతం, పారిశుధ్య ఏర్పాట్లు, విద్యుత్ సరఫరా, తాగునీరు, మరుగుదొడ్ల ఏర్పాట్లు వంటి పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయని తెలిపారు. కొద్ది రోజులు. మాత్రమే సమయం ఉన్నందున రేయింబవళ్లు పనులు జరగాలని అధికారులను కాంట్రాక్టర్లు ను ఆదేశించారు. సరస్వతి మాతా విగ్రహం పూలతో ముస్తాబు చేయాలని సూచించారు. పటిష్ట బారికేడ్లు ఏర్పాటు చేయాలని, భక్తులు నదిలోకి వెళ్లకుండా ప్రమాద హెచ్చరికల బోర్డ్స్ ఏర్పాటు చేయాలని అన్నారు.ఈ పనులన్నింటిని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరే నిరంతరం పర్యవేక్షిస్తూ, అధికారులకు తగిన సూచనలు, మార్గదర్శకాలు అందిస్తున్నారు.సరస్వతి పుష్కరాలను విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం సర్వం సిద్ధంగా ఉందని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్, దేవాదాయ, పంచాయతి రాజ్, ఆర్ డబ్ల్యూఎస్, విద్యుత్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.



## ఘనంగా ప్రెస్ క్లబ్ క్యాషియర్ మక్బూద్ జన్మదిన వేడుకలు

**తొలి అక్షరం/కోరుట్ల మే10:** టీయూడబ్ల్యూజే(ఐజేయు) ప్రింట్ మీడియా మెట్ పల్లి ప్రెస్ క్లబ్ క్యా షియర్ మక్బూద్ పుట్టినరోజు వే డుకలు పట్టణంలో ఘనంగా నిర్వ హించారు.మక్బూద్ పుట్టినరోజు సందర్భంగా ప్రెస్ క్లబ్ సభ్యులు ప్రె స్ క్లబ్ కార్యాలయంలో శాలువాతో ఘనంగా సన్మానించి కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టీ యూ డబ్ల్యూ జే (ఐ జే యూ) ప్రింట్ మీడియా అ ధ్యక్షులు బూరం సంజీవ్, జనరల్ సెక్రెటరీ మొహమ్మద్ అజీమ్ గౌరవ అధ్యక్షుడు ఆగ సురేష్, ఉపాధ్య క్షులు జంగం విజయ్, సాజిద్ పా షా,సహాయ కార్యదర్శి పింజరి శి వ,ఆర్గనైజింగ్ సెక్రటరీ ,ఎం.డి స మియొద్దీన్ ,కార్యవర్గ సభ్యులు, మహమ్మద్ అఫ్రోజ్ ,పొనగాని మ హేందర్,కుర్రరాజేందర్ ,తదితరులు పాల్గొన్నారు.

## పరామర్శ



**తొలి అక్షరం/రాయికల్ మే 10:** రాయికల్ పట్టణానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయులు కన్నేవని మల్లారెడ్డి గారి కూతురు సంజన రెడ్డి మరణించగా మరియు మామిడి సంజీవ్ నానమ్మ మామిడి రాజవ్వ ప్రమాదవశాత్తు బావిలో పడి మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన ప్రగాఢ సానుభూతి తెలిపారు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ వారి వెంట నాయకులు కేడీసీసీ జిల్లా మెంబర్ ముప్పాళ్ళ రామచందర్ రావు, పాక్స్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి,నాయకులు కోల శ్రీనివాస్, గన్నె రాజీ రెడ్డి ,మహేంద్ర బాబు,,అచ్యుత రావు,రవీందర్ రెడ్డి,లక్ష్మి నారాయణ,చంద్ర తేజ, గూడ గంగారెడ్డి, పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు ఆనంద్ రావు,రమణ రావు,బద్దం సంజీవ్,తదితరులు ఉన్నారు.

## యాదవులు రాజకీయంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

### - యాదవ సంఘం అడహాక్ కమిటీ జిల్లా కార్యవర్గ సభ్యులు



**తొలి అక్షరం/జగిత్యాల మే 10:** యాదవులు రాజకీయంగా ఆర్థికం గా అభివృద్ధి చెందాలని యాదవ సంఘం అడహాక్ కమిటీ జగిత్యాల జిల్లా కార్యవర్గ సభ్యులు,మండల ఇంచార్జి లు గుడిసె జితేందర్ యా దవ్,సుదా నారాయణ యాద వ్ ,చేరుపూరి సుభాష్ యాదవ్ , బ నక శంకర్ యాదవ్,నరిగే సురేష్ యాదవ్ అన్నారు.బీర్ పూర్ మం డలం తుంగూర్ గ్రామంలో జరిగిన యాదవ సంఘ సమావేశంలో స భ్యత్వ నమోదుతో సంఘ బలో పేతం,సమస్యల పరిష్కారం జనా భా ప్రాతి పదికన యాదవులకు ద క్కాల్సిన హక్కుల సాధన తదితర విషయాలు చర్చించారు.అనం తరం తుంగూరు గ్రామ యాదవ సంఘ సభ్యులు 36 మంది సభ్య త్వం తీసుకోగ వారికి సభ్యత్వ ర సీదులందించిన జిల్లా కార్యవర్గ సభ్యులు మాధగిరి దినేష్ యాదవ్,కొమిరెల్లి బాలకృష్ణ యాదవ్, శివ యాదవ్,అజయ్ యాదవ్,మల్లేష్ యాదవ్,అశోక్ యాదవ్, స్వామి యాదవ్, అంజ న్న యాదవ్, శంకర్ యాదవ్ తది తరులు పాల్గొన్నారు..

## రాజన్న ఆలయంలో పెరిగిన భక్తుల రద్దీ

**తొలి అక్షరం/వేములవాడ :** దక్షిణ కాశీగా పేరుగాంచిన పవిత్ర పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో శనివారం భక్తులతో కిటకిటలాడింది.తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి శుక్రవారం సాయంత్రానికి భారీ సంఖ్యలో తరలివచ్చారు. వేకువజామున నుండే మొదట తలనీలాలు సమర్పించి పవిత్ర ధర్మగుండంలో స్నానం చేసి స్వామి వారికి ప్రితికరమైన కోడె మొక్కులు చెల్లించి క్యూలైన్ ద్వారా దర్శనం ఆచరించి గండాలు పోవాలని గంట దీపంలో నూనె సమర్పించారు. భక్తులకు కావలసిన ఏర్పాట్లను అధికారులు సమకూర్చారు.



# వేములకొండ ఐకేపీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించిన పారా లీగల్ వాలంటీర్స్







**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే10:** యాదాద్రి భువనగిరి జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ యాదాద్రి భువనగిరి అదేశాల అనుసారం శనివారం(అనగా తేదీ: 10-05-2025,)నాడు మండల న్యాయ సేవా అధికార సంస్థ రామన్నపేట అధ్వర్యంలో వలిగొండ మండలంలోని వేములకొండ ఐకేపీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను పారా లీగల్ వాలంటీర్ బత్తుల గణేష్, కానుగంటి శ్రీశైలంలు ఆకస్మికంగా సందర్శించడం జరిగింది. అక్కడ తూకం(కాంట)తీరును పరిశీలించడం జరిగింది. రైతుల పంట కొనుగోలు రశీదులు, ట్రక్ షీట్ బుక్ లను పరిశీలించడం జరిగింది. అక్కడ మార్కెట్లో కాంటా తీరులో ప్రతి బస్తాకి 500 గ్రాముల(అర కిలో) రైతులు నష్టపోతున్న తీరును గమనించి, రైతులకి అవగాహన కల్పించడం జరిగింది. అదేవిధంగా అక్కడ రైతులకి, హమాలీ వారికి కనీసం నీటి సదుపాయం కూడా కల్పించడం లేదని గుర్తించడం జరిగింది. మార్కెట్ ను నడపడానికి మొత్తం 4 లేదా 5 మంది ఉండాల్సి ఉండగా ఇక్కడ ముగ్గురు మాత్రమే మార్కెట్లో ఉన్నట్లు గుర్తించడం జరిగింది. సెంటర్ ద్వారా కొనుగోలు చేసిన వడ్లకి తాలు పట్టే మిషన్ కొనుగోలు చేశారు కానీ అట్టి మిషన్ రైతులకి ఉచితంగా అందజేసే సౌకర్యం ఉన్నప్పటికీ గత సంవత్సరం వరకు ఉచితంగా కాకుండా ఒక గంటకి రూ.600/- రూపాయలు చొప్పున తీసుకున్నట్లు రైతులు తెలిపారు. ఈ సారి అట్టి మిషన్ పాడు అయిందని తెలుపుతూ రిపేర్ చేపించకుండా వేరే చోట పట్టించుకోకుండా చెట్ల పొదల్లో ఉంచినట్లు గుర్తించడం జరిగింది. ఇట్టి విషయాలపై పూర్తి వివరాలతో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ సెక్రటరీ యాదాద్రి భువనగిరి జిల్లా వారికి ప్రత్యేక నివేదిక అందజేయడం జరుగుతుంది.

# పేదప్రజల సీఎం సహాయనిధి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే

**తొలి అక్షరం/జోగులాంబ గద్వాల ప్రతినిధి:** గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు గద్వాల మండలం వివిధ గ్రామానికి సంబంధించిన లబ్ధిదారులకు సీఎం సహాయ నిధికి నమోదు చేసుకున్న వారికి సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అదేశాలు మేరకు ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, జిల్లా సీనియర్ నేత రమేష్ నాయుడు చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. సీఎం సహాయనిధి ద్వారా 35 మందికి లబ్ధిదారులు 9లక్ష 14,500 రూపాయిలు మంజూరు కావడం జరిగినది తెలుగు చిన్న నర్సింహులు /లక్కి రామన్న కు (చికిత్స) నిమిత్తం 60000 రూపాయల చెక్కును.బేబీ నర్మదా /శ్రీధర్ రెడ్డి కు (చికిత్స) నిమిత్తం 60000 రూపాయల చెక్కును.విజయ్ భాస్కర్ రెడ్డి /వీర రెడ్డి కు (చికిత్స) నిమిత్తం 60000 రూపాయల చెక్కును.మంచాల రాజీవలోచన్ రెడ్డి %ం/శీ% రామచంద్ర రెడ్డి కు (చికిత్స) నిమిత్తం 60000 రూపాయల చెక్కును.పిచిగుంట్ల మల్దకల్/ నడిపన్న కు (చికిత్స) నిమిత్తం 60000 రూపాయల చెక్కును.తెలుగు నర్సింహులు /నడిప నర్సింహులు కు (చికిత్స) నిమిత్తం 54000 రూపాయల చెక్కును.హస్మత్ బేగం / దౌలత్ మియా కు (చికిత్స) నిమిత్తం 50000 రూపాయల చెక్కును.శారదా /పాండు కు (చికిత్స) నిమిత్తం 50000 రూపాయల చెక్కును.సువర్తమ్మ సంధ్య/ప్రమోద్ కుమార్ కు (చికిత్స) నిమిత్తం 40000 రూపాయల చెక్కును.సంధ్య బుద్దన్న రాణి కు (చికిత్స) నిమిత్తం 36000 రూపాయల చెక్కును.బుజ్జి /బోయ తిమ్మన్న కు (చికిత్స) నిమిత్తం 32000 రూపాయల చెక్కును.అంజన్న /వెంకన్న కు (చికిత్స) నిమిత్తం 33000




రూపాయల చెక్కును. బి .వినోద్ /బి . శివన్న కు (చికిత్స) నిమిత్తం 30000 రూపాయల చెక్కును.వెంకటేశ్ / శంకరయ్య కు (చికిత్స) నిమిత్తం 26000 రూపాయల చెక్కును.లేట్ బీసమ్మ/జమ్మన్న కు (చికిత్స) నిమిత్తం 25000 రూపాయల చెక్కును.లేట్ వేణు గోపాల్ / బోయ కళ్యణి కు (చికిత్స) నిమిత్తం 25000 రూపాయల చెక్కును.వాసన /టేబుల్ కు (చికిత్స) నిమిత్తం 24000 రూపాయల చెక్కును.లేట్ వేణు గోపాల్ /బోయ కళ్యాణి కు (చికిత్స) నిమిత్తం 22500 రూపాయల చెక్కును.రంగస్వామి / రంగన్న కు (చికిత్స) నిమిత్తం 22000 రూపాయల చెక్కును.కృష్ణ /హనుమంతు కు (చికిత్స) నిమిత్తం 22000 రూపాయల చెక్కును.లేట్ వేణు గోపాల్ /బోయ కళ్యాణి కు (చికిత్స) నిమిత్తం 21500 రూపాయల చెక్కును.కురవ బీచుపల్లి / శేషన్న కు (చికిత్స) నిమిత్తం 21500 రూపాయల చెక్కును.సురధమ్మ పుల్లమ్మగారి / సత్య రెడ్డి కు (చికిత్స) నిమిత్తం 20000 రూపాయల చెక్కును.జి. మల్లేష్ / జి. నడిపి తిమ్మన్న కు (చికిత్స) నిమిత్తం 20000 రూపాయల చెక్కును.గోల్ల సుజాత/గోల్ల బీసన్న కు (చికిత్స) నిమిత్తం 19000 రూపాయల చెక్కును.లేట్ వేణు గోపాల్ /బోయ కళ్యాణి కు (చికిత్స) నిమిత్తం 18000 రూపాయల చెక్కును.లేట్ వేణు గోపాల్ / బోయ కళ్యాణి కు (చికిత్స) నిమిత్తం 17000 రూపాయల చెక్కును.లేట్ వెంకన్న / శంకరమ్మ కు (చికిత్స) నిమిత్తం 16000 రూపాయల చెక్కును.బి. శారద / బి . చిన్న కురుమన్న కు (చికిత్స) నిమిత్తం 15000 రూపాయల చెక్కును.సుధాకర్ / జయరాములు కు (చికిత్స) నిమిత్తం 14000 రూపాయల చెక్కును.నారాయణ్ /హనుమాన్ (చికిత్స) నిమిత్తం 12000 రూపాయల చెక్కును.లేట్ వేణు గోపాల్ /బోయ కళ్యాణి కు (చికిత్స) నిమిత్తం 12500 రూపాయల చెక్కును.లేట్ వేణు గోపాల్ /బోయ కళ్యాణి కు (చికిత్స) నిమిత్తం 12000 రూపాయల చెక్కును.కే . బుచన్న /కే . శంతన్న కు (చికిత్స) నిమిత్తం 11000 రూపాయల చెక్కును.జమ్మన్న / పెద్ద రాములు (చికిత్స) నిమిత్తం 9000 రూపాయల చెక్కును.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్లు అశోక్ రెడ్డి, సత్య రెడ్డి, నాయకులు భాస్కర్ రెడ్డి, లక్ష్మీకాంత్ రెడ్డి, రంగన్న, సత్యనారాయణ, నరేందర్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, శాంతిరాజ్ , సూరి, లక్ష్మన్న శ్రీకాంత్, కిట్టు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులు గెలుపు ఓటమి సమానంగా స్వీకరించాలి

- గద్వాల ప్రీమియర్ లీగ్ సీజన్-5 క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే
- ఎమ్మెల్యే క్రికెట్ ఆడిన క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించడం జరిగినది.
- ఎమ్మెల్యేకి నాయకులు క్రీడాకారులు శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు

**తొలి అక్షరం/జోగులాంబ గద్వాల ప్రతినిధి:** గద్వాల జిల్లా కేంద్రంలోని ఇండోర్ స్టేడియం నందు అజయ్ ఆధ్వర్యంలో గద్వాల ప్రీమియర్ లీగ్ సీజన్ -5 క్రికెట్ టోర్నమెంట్ ను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమెహన్ రెడ్డి ప్రారంభించడం జరిగినది.అండర్ 14 ,16 క్రికెట్ క్రీడలు ప్రదర్శించి గెలుపొందిన బాల బాలికలకు ఎమ్మెల్యే మెమొంటోస్ ను అందజేశారు.ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులకు పెద్దపీట వేయడం జరిగింది. విద్యతో పాటు క్రీడా రంగాల్లో కూడా నైపుణ్యత కలిగి ఉండాలి. క్రికెట్, కబడ్డీ లో గ్రామీణ ప్రాంతాల్లో





ఎంతో మంది క్రీడాకారులు జాతీయ స్థాయిలో క్రికెట్ ఆడడం జరిగినది. ఇలాగే భవిష్యత్తులో ఇండియా క్రికెట్ టీమ్ కు కూడా సెలెక్ట్ కావాలి అని ఆకాంక్షించారు. క్రీడలు ప్రతి ఒక యువత చదువుతోపాటు క్రీడారంగంలో కూడా నైపుణ్యత కలిగి ఉండాలి. క్రీడల వల్ల మనకు శారీరకంగా మానసికంగా దృఢత్వం లభిస్తుంది.గద్వాల ప్రాంతాల్లో క్రికెట్ క్రీడల్లో కూడా ఎక్కువనే చెబుతున్నారు. కాబట్టి ప్రతి ఒక్కరు క్రికెట్ క్రీడల్లో మంచి ప్రదర్శన ఇచ్చి రాష్ట్రస్థాయిలో జాతీయస్థాయిలో అంతర్జాతీయ స్థాయిలో మంచి క్రీడా ప్రదర్శన వేయాలి మా వార్డ్, మీ తల్లిదండ్రులకు గద్వాల కి మంచి పేరు ప్రతిష్టలు తీసుకొచ్చే విధంగా కృషి చేయాలని కోరారు.భారతదేశానికి విపత్తు వచ్చే సమయంలో యువత ముందుండాలి అని సూచించారు.ప్రతి ఒక్క క్రీడాకారులు సోదరు భావంతో కలిసిమెలిసి కీడును ప్రదర్శించాలి అని పేర్కొన్నారు ఓటమి విజయానికి నాంది పలికారు...ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్, మాజీ ఎంపీపీ విజయ్, మాజీ కౌన్సిలర్స్ నాగిరెడ్డి నరహరి శ్రీనివాసులు, పూడూరు కృష్ణ, శ్రీను, నరహరి గౌడ్, రామకృష్ణ శెట్టి, రిజ్వాన్, సుధాకర్ సుదర్శన్, నాయకులు లక్ష్మన్న , ప్రభాకర్ గౌడ్, క్రికెట్ కోచ్ శ్రీను, క్రికెట్ క్రీడాకారులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్మెంట్ సర్వేయర్ శిక్షణకు దరఖాస్తులు

**తొలి అక్షరం/భూపాలపల్లి : మే 10 :** తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్మెంట్ (తాలిమ్) నుండి లైసెన్స్‌సర్వేయర్ శిక్షణకు అర్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అర్హులైన అభ్యర్థులు తెలంగాణలోని అన్ని మీ సేవా కేంద్రాలలో లైసెన్స్ సర్వేయర్ శిక్షణ కార్యక్రమానికి దరఖాస్తు చేయకోవచ్చని, ఎంపికైన అభ్యర్థులకు జిల్లా ప్రధాన కేంద్రాలలో మొత్తం 50 పని దినాలలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. అభ్యర్థుల అర్హతలు ఇంటర్మీడియట్ (గణిత శాస్త్రం ఒక అంశంగా



ఉండాలి) కనీసం 60% మార్కులతో ఐటీఐ (డ్రాఫ్ట్స్ మెన్ (సివిల్), డిప్లొమా (సివిల్) బి.టెక్ (సివిల్) లేదా ఇతర సమానమైన అర్హతదరఖాస్తు చేయు విధానందరఖాస్తు ఫారం, ప్రాస్పెక్టర్స్ మే 5 నుండి మే 17 వ తేదీ వరకు మీ సేవా కేంద్రాలలో మాత్రమే రూ 100/- చెల్లించి పొందవచ్చునని అన్నారు.దరఖాస్తుల సమర్పణకు చివరి తేదీ: 17.05.2025 (మీ సేవ కేంద్రాల్లో మాత్రమే) ఫీజు వివరాలు OC అభ్యర్థులకు రూ.10,000/-, BC అభ్యర్థులకు రూ.5,000/-, SC/ST అభ్యర్థులకు రూ.2,500/-లైసెన్స్ కలిగిన సర్వేయర్లుగా మారేందుకు ఇదొక సువర్ణ అవకాశమని అర్హత కలిగిన అభ్యర్థులు, తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మానేజ్మెంట్ నుండి విడుదల చేసిన నోటిఫికేషన్ ప్రకారం దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ స్పష్టంచేశారు.




# ప్రదీప్ రంగనాథన్..డ్యూడ్ మూవీ

తమిళ సినీ ఇండస్ట్రీలో 'లవ్ టుడే' సినిమాతో నటుడిగా, డైరెక్టర్‌గా సంచలన ఎంట్రీ ఇచ్చిన ప్రదీప్ రంగనాథన్, 'డ్రాగన్' సినిమాతో తన సక్సెస్ జర్నీని కంటిన్యూ చేశాడు. ఈ ద్విభాషా మూవీ తమిళ, తెలుగు ఆడియన్స్‌ను ఫిదా చేస్తూ అతని ఫేమ్‌ను మరో లెవెల్‌కి తీసుకెళ్లింది. బ్యాక్ టు- బ్యాక్ హిట్స్‌తో జోష్‌లో ఉన్న ప్రదీప్, ఇప్పుడు బిగ్ బ్యానర్ మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తున్న పాన్ ఇండియా మూవీలో హీరోగా చేస్తున్నాడు. ఈ సినిమాతో కీర్తిస్వరన్ డైరెక్టర్‌గా డెబ్యూ చేయబోతున్నాడు. 'ప్రేమలు' స్టార్ మమితా బైజు ఈ సినిమాలో హీరోయిన్‌గా కనిపించనుండగా, సీనియర్ యాక్టర్ శరత్ కుమార్ ఓ కీలక రోల్‌లో నటిస్తున్నాడు. మేకర్స్ సినిమా –టైటిల్‌ను ఆఫీషియల్‌గా రివీల్ చేసి, పోస్టర్‌ను లాంచ్ చేశారు. అలాగే, రిలీజ్ డేట్ గురించి కూడా బిగ్ అనౌన్స్‌మెంట్ చేశారు. 'డ్యూడ్' అనే కూల్, యూత్‌ఫుల్ –టైటిల్‌తో తెరకెక్కుతున్న ఈ మూవీ ఫస్ట్ లుక్ పోస్టర్‌లో ప్రదీప్ రంగనాథన్ సీరియస్ అండ్ ఇం–టె–న్స్ లుక్‌లో దర్శనమిచ్చాడు. అతని ఫేస్‌పై గాయాలు, హ్యాండ్‌లో మంగళసూత్రం, గట్స్‌తో నిండిన ఎక్స్‌ప్రెషన్‌తో ఈ పోస్టర్ కళ్లు చెదిరేలా ఉంది. –టైటిల్, ఫస్ట్ లుక్ చూస్తే, 'డ్యూడ్' ఒక మోడర్న్ ట్విస్ట్‌తో ఫుల్ ఎంటర్–టైన్‌మెంట్ ప్యాకేజ్‌గా కనిపిస్తోంది. ఈ సినిమా 2025 దీపావళి సీజన్‌లో వరల్డ్‌వైడ్‌గా గ్రాండ్‌గా రిలీజ్ కాబోతోంది. మైత్రి మూవీ మేకర్స్ ఈ ద్విభాషా ప్రాజెక్ట్ కోసం యంగ్ అండ్ టాలెం–టె–డ్ టీ–మ్‌ను రంగంలోకి దింపింది. మ్యూజిక్ డిపార్ట్‌మెంట్‌లో రైజింగ్ స్టార్ సాయి అభ్యంకర్ లీడ్ చేస్తుండగా, సినిమాటోగ్రఫీని నికేత్ బొమ్మి హ్యాండిల్ చేస్తున్నాడు. ప్రొడక్షన్ డిజైన్‌ను లతా నాయుడు, ఎడిటింగ్‌ను బరత్ విక్రమన్ స్టీర్ చేస్తున్నారు, సినిమా విజువల్ వరల్డ్‌ను నెక్స్ట్ లెవెల్‌కి తీసుకెళ్లడానికిప్రస్తుతం షూటింగ్ ఫుల్ స్వింగ్‌లో జరుగుతోంది. దీపావళికి ఆడియన్స్‌కు కిక్కిచ్చే ఎంటర్–టైనర్ ఇవ్వడానికి టీ–మ్ ఫుల్ స్పీడ్‌లో వర్క్ చేస్తోంది. 'డ్యూడ్' తెలుగు, తమిళ, కన్నడ, మలయాళం, హిందీ లాంగ్వేజెస్‌లో రిలీజ్ కానుంది.

# దశాబ్దాల బాధకు ఇది సమాధానం



## యుద్ధంపై జాన్వీకపూర్ పోస్ట్

పాకిస్థాన్–భారత్ యుద్ధ నేపథ్యంలో ఇండియన్ ఆర్మీపై దేశ వ్యాప్తంగా ప్రశంసలు కురుస్తూనే ఉన్నాయి. సామాన్యుడి నుంచి సెలబ్రిటీల దాకా అందరూ ఇండియన్ ఆర్మీకి మద్దతు పలుకుతున్నారు. జాన్వీకపూర్ ఇప్పటికే వరుసగా పోస్టులు పెడుతూ ఇండియన్ ఆర్మీకి మద్దతు ప్రకటిస్తోంది. తాజాగా యుద్ధ వాతావరణం గురించి సుదీర్ఘ పోస్టు పెట్టింది. 'ఇన్ని రోజులు మనం యుద్ధం రావొద్దనే కోరుకున్నాం. కానీ టెర్రరిస్టుల మన ప్రజలను చంపుతుంటే సహించేది లేదు. ఇండియా ఎన్నడూ కయ్యానికి కాలు దువ్వలేదు. ఇన్ని రోజులు మన మీద జరిగిన దాడులను తిప్పి కొడుతున్నాం. కానీ దశాబ్దాల బాధ ఇప్పుడు పెరిగింది. ఆ బాధను తీర్చుకోవడానికే ఇప్పుడు మన ఇండియన్ ఆర్మీ రంగంలోకి దిగింది. ఇది దూకుడు కాదు.. దశాబ్దాల బాధకు సమాధానం. –టె–ర్రరిస్టులు అనే వారు భూమ్మీద ఉండటానికి వీల్లేదు. మన సైనికులు బార్డర్ దగ్గర పోరాడుతూ మనల్ని కాపాడుతున్నారు. మన దేశ సౌభ్రాతృత్వాన్ని కాపాడుతున్న సైనికులకు ఎప్పటికీ రుణపడి ఉండాలి. వాళ్ల వల్లే మనం సేఫ్ గా ఉంటు–న్నాం. ఇలాంటి –టైమ్ లో దేశమంత మన ఇండియన్ ఆర్మీకి మద్దతు నిలవాలి. ఎలాంటి ఫేక్ న్యూస్ ను వ్యాప్తి చేయొద్దు' అంటూ చెప్పుకొచ్చింది ఈ బ్యూటీ



# నాకు తెలియకుండానే హీరోను చేశారు

## - శ్రీకాకుళం షర్లాక్ హోమ్స్ మూవీపై వెన్నెల కిషోర్




తాను హీరో అని తనకే తెలియకుండా ఒక సినిమా చేసినట్లు– వెన్నెల కిషోర్ చెప్పుకొచ్చాడు. అసలు విషయం ఏమిటంటే, వెన్నెల కిషోర్ కీలకపాత్రలో 'శ్రీకాకుళం షర్లాక్ హోమ్స్' అనే సినిమా రూపొందింది. ఈ సినిమాలో హీరో వెన్నెల కిషోర్ అని ముందు నుంచి సినిమా టీం చెబుతూ వచ్చింది. అంతేకాక, వెన్నెల కిషోర్ ప్రమోషన్స్‌కి ఎందుకు రాలేదు అంటే, అది ఆయన్ని అడగాలంటూ కామెంట్ చేయడం హాట్ టాపిక్ అయింది. ఈ విషయం మీద వెన్నెల కిషోర్ స్పందించాడు. నాకు నేను ఈ సినిమాలో హీరో అనే సంగతి తెలియదు. నాకు ముందుగా సినిమా కథ మొత్తం చెప్పలేదు. ఈ మధ్య నేను అలా అడగడం కూడా మానేశాను. ఎందుకంటే కొంతమంది కథ మొత్తం అడిగితే ఫీల్ అవుతున్నారు. కాబట్టి నా వరకు ట్రాక్ చెప్పమన్నాను, చెప్పారు. ఏడు రోజుల డేట్స్ ఇచ్చాను, షూట్ చేశాను. తర్వాత ఇంకొన్ని ఎమోషనల్ సీన్స్ యాడ్ చేయాలన్నారు. వెళ్లి నటించి వచ్చాను. సినిమా రిలీజ్ సమయంలో నేను హీరో అని పోస్టర్ వేస్తే ఆశ్చర్యపోయాను. అసలు నాకే తెలియకుండా నన్ను హీరోగా ఎలా చేశారో అర్థం కాలేదు. నాకు ముందు చెప్పినప్పుడు ఆ సినిమాలో వేరే హీరో ఉన్నాడు, అతనికి జంటగా అనన్య నాగాళ్ల నటిస్తుందని చెప్పారు. కానీ చివరికి నన్ను హీరోగా చేసి ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చారు. ఇది నాకు తెలియకుండా జరిగింది. ముందే నాకు దర్శక నిర్మాతలు నేనే హీరోనని చెప్పి ఉంటే, అప్పుడు నేను ప్రమోషన్స్‌కి కూడా వచ్చి ఉండేవాడినేమో అంటూ ఆయన మాట్లాడారు.



# బాలీవుడ్‌లో ఆపరేషన్ సిందూర్..!

ఆపరేషన్ సిందూర్' శత్రుదేశం వెన్నులో వణుకుపుట్టిస్తోన్న పేరిది. ప్రతి భారతీయుడు సగర్వంగా చెప్పుకొంటున్న ఈ పేరుతో సినిమా రానుంది. ఏప్రిల్ 22న జరిగిన పహల్గాం ఉగ్రదాడికి వ్యతిరేకంగా మన సైన్యం చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' పేరుతో బాలీవుడ్‌లో సినిమాను తెరకెక్కించనున్నారు. దీనిపై అధికారిక ప్రకటన చేసి ఓ పవర్‌ఫుల్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఉత్తమ్ నితిన్ దర్శకత్వంలో ఈ సినిమా రానుంది. నిక్కీ విక్కీ భగ్నానీ ఫిల్మ్స్ పతాకంపై ఈ చిత్రం తెరకెక్కనుంది. తాజాగా విడుదల చేసిన పోస్టర్‌లో యూనిఫాం ధరించి.. రైఫిల్ పట్టుకొని నుదుటన సిందూరం పెట్టుకుంటోన్న మహిళను చూపారు. అలాగే బ్యాక్‌గ్రౌండ్‌లో ఫైటర్ జెట్‌లను, మండుతున్న యుద్ధ భూమిని చూపారు. ప్రస్తుతం భారత్ – పాక్‌ల మధ్య జరుగుతోన్న ఉద్రిక్తతలను, పహల్గాం సంఘటనను ఈ చిత్రంలో చూపనున్నట్లు– స్పష్టమవుతోంది. త్వరలోనే ఇందులో నటించనున్న నటీ–నటు–ల వివరాలను వెల్లడించనున్నారు. ఉగ్రవాద లోకానికి వణుకు పుట్టించిన 'ఆపరేషన్ సిందూర్' పేరుతో సినిమా తీసేందుకు సినీ దర్శక నిర్మాతలు పోటీ–పడ్డారు. ఈ పేరును ప్రకటించినప్పుడే సుమారు 15 నిర్మాణ సంస్థలు దీనికోసం రిజిస్టర్ చేసుకున్నాయి. ఇండియన్ మోషన్ పిక్చర్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్‌లో జీ స్టూడియోస్, టీ––సిరీస్ లాంటి కొన్ని బాలీవుడ్ బడా నిర్మాణసంస్థలు కూడా ఈ పేరు కోసం పోటీ–పడుతూ దరఖాస్తు చేసుకున్న విషయం తెలిసిందే.

# మరోమారు విజయ్,రష్మికల జోడీ




విజయ్ దేవరకొండ ఈ నెలలోనే 'కింగ్డమ్' సినిమాతో సందడి చేయనున్నారు. ఆ తర్వాత ఆయన చేయనున్న సినిమాలు ఇప్పటికే ఖరారైన సంగతి తెలిసిందే. రెండు సినిమాలూ సెట్స్‌పైకి వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నాయి. విజయ్ దేవరకొండ పుట్టినరోజుని పురస్కరించుకుని శుక్రవారం ఆయా సినిమాలకి సంబంధించిన పోస్టర్లని విడుదల చేశాయి చిత్రబృందాలు. విజయ్ దేవరకొండ (÷ుశా ఉ।÷ఎ।సశుశ) కథానాయకుడిగా మైత్రీ మూవీ మేకర్స్, టి.సిరీస్ సంస్థలు కలిసి ఓ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. రాహుల్ సంకృత్యాన్ దర్శకత్వం వహిస్తున్నారు. నవీన్ ఎర్నేని, వై.రవిశంకర్, భూషణ్‌కుమార్, క్రిషన్ కుమార్ నిర్మాతలు. ఇందులో విజయ్ సరసన రష్మిక కథానాయిక. బ్రిటిష్‌పాలన కాలం నేపథ్యంలో, 1854 – 1878 మధ్య జరిగిన చారిత్రక సంఘటనల ఆధారంగా ఈ చిత్రం రూపొందుతోంది. త్వరలోనే చిత్రీకరణ ప్రారంభం కానుంది. విజయ్ ధ్యానముద్రలో ఉన్న లుక్‌ని చిత్రబృందం విడుదల చేసింది. పాన్ ఇండియా స్థాయిలో, ఇప్పటివరకూ ఎవరూ స్పృశించని కథాంశంతో వస్తున్న ఓ శక్తిమంతమైన సినిమా ఇదని చిత్రవర్గాలు తెలిపాయి. విజయ్ దేవరకొండ కథానాయకుడిగా, రవికిరణ్ కోలా దర్శకత్వంలోనూ ఓ సినిమా రూపొందనున్న సంగతి తెలిసిందే. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్‌రాజు – శిరీష్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. గ్రామీణ నేపథ్యంలో సాగే యాక్షన్ డ్రామాగా, పాన్ ఇండియా స్థాయిలో ఈ సినిమా రూపొందుతోంది. త్వరలోనే రెగ్యులర్ చిత్రీకరణ ప్రారంభిస్తున్నట్టు–గా ప్రకటిస్తూ, లుక్‌ని విడుదల చేసింది చిత్రబృందం. భారతీయ సైన్యానికి తన వంతు బాధ్యతగా విరాళాన్ని అందజేయనున్నట్టు– తెలిపారు కథానాయకుడు విజయ్ దేవరకొండ. రానున్న కొన్ని వారాలపాటు– తన క్లాత్ బ్రాండింగ్ రౌడీ వేర్ అమ్మకాలతో వచ్చే లాభాల్లో కొంత వాటాని భారత సైన్యానికి విరాళంగా ఇవ్వనున్నట్టు– ఆయన ఓ ప్రకటనలో తెలిపారు. మేడ్ ఇన్ ఇండియా మాత్రమే కాదు, మేడ్ ఫర్ ఇండియా కూడా అంటూ తన సామాజిక మాధ్యమాల ద్వారా ఓ పోస్ట్‌ని పంచుకున్నారు విజయ్.



# త్రిషపై ఘాడమైన ప్రేమని చూపించిన నెటిజన్.. తాజ్‌మహల్‌ని మించిన ప్రేమ మందిరం కడతాడేమో?

చెన్నై చంద్రం త్రిష టాలీవుడ్ ప్రేక్షకులని సైతం ఎంతగానో అలరించింది. స్టార్ హీరోల సరసన నటించి మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకుంది. రెండు దశాబ్దాలుగా తన అందంతో, అభినయంతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేస్తున్న ఈ అమ్మడు ఇప్పటికీ టాప్ లీగ్‌లో కొనసాగుతుంది.. తెలుగుతో పాటు తమిళం, మలయాళం సినిమాల్లో బ్యాక్ టూ బ్యాక్ హిట్స్ అందుకుంటూ దూసుకుపోతోంది. ప్రస్తుతం తెలుగులో చిరంజీవి సరసన విశ్వంభర అనే చిత్రం చేస్తుంది. సాధారణంగా సెకండ్ ఇన్నింగ్స్‌లో అవకాశాలు రావడం చాలా అరుదు. కాని త్రిష మాత్రం అద్భుతమైన అవకాశాలు అందుకుంటుందిఇప్పుడు కేవలం సీనియర్ హీరోలకు జోడీగా మాత్రమే నటిస్తోంది. యంగ్ హీరోలకు నో ఛాన్స్ అంటోంది. ఇటీవలే మాలీవుడ్ లో అడుగుపెట్టింది. 42 వ పడిలోకి అడుగు పెట్టిన కూడా త్రిష అందం ఏ మాత్రం తగ్గలేదు. ఈ క్రమంలో త్రిష అందాన్ని పొగిడేస్తూ ఓ నెటి జనుడు మనసులో ప్రేమను బయట పెట్టాడు. గతంలో త్రిషకి ఎన్నో లవ్ ప్రపోజల్స్ వచ్చి ఉంటాయి. కాని ఈ ప్రపోజల్ మాత్రం త్రిష తప్పక అంగీకరించాల్సిందే. అంత గొప్పగా ప్రేమను కురిపించాడు. ముంతాజ్ ప్రేమకు గుర్తుగా తాజ్ మహల్ ని కట్టారు.